


నేటి దినపత్రిక **సూర్య**
www.suryaa.com

ప్రకాశం బాపట్ల

శుక్రవారం | 12 సెప్టెంబరు 2025 | పేజీలు 8


# ప్రకాశం కలెక్టర్‌గా పి.రాజాబాబు

## ప్రస్తుత కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా గుంటూరుకు బదిలీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా నూతన కలెక్టర్‌గా పి.రాజాబాబు నియమితులయ్యారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా పని చేస్తున్న ఏ.తమీమ్ అన్సారియా గుంటూరు జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ క్రమంలో ఏపి పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెక్రటరీగా పని చేస్తున్న పి.రాజాబాబును ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా నియమించింది. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఆత్రేయపురం మండలం వద్దిపర్రు గ్రామానికి చెందిన పి.రాజాబాబు 2013లో ఆంధ్రప్రదేశ్ ఐఏఎస్ సర్వీస్‌లో చేరారు. అప్పటి నుంచి అనేక ప్రభుత్వ హోదాల్లో పని చేశారు. కృష్ణా జిల్లా కలెక్టర్‌గా, ఏపి హౌసింగ్ కార్పొరేషన్ ఎండి, సిఈవోగా, ఏపిఎస్ఎస్‌డిసి ఎండి, సిఈవోగా పని చేశారు. ప్రస్తుతం ఏపి పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపిపిఎస్‌సి) సెక్రటరీగా పని చేస్తున్న రాజాబాబును ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది.

# బాపట్ల కలెక్టర్‌గా డాక్టర్ వినోద్‌కుమార్

## ప్రస్తుత కలెక్టర్ జె.వెంకటమురళి బదిలీ - ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

సూర్యప్రతినిధి, బాపట్ల

బాపట్ల జిల్లా నూతన కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం జిల్లా కలెక్టర్‌గా పని చేస్తున్న జె.వెంకట మురళి బదిలీ అయ్యారు. 2004-2005 ఐఏఎస్ బ్యాచ్‌కి చెందిన ఆయన మొదట ఎంబిబిఎస్ పూర్తి చేసి డాక్టర్‌గా సేవలందించారు. గతంలో ఉమ్మడి అనంతపురం జిల్లా ట్రైనీ కలెక్టర్‌గా పని చేశారు. అనంతరం ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండిగా, రంప చోడవరం సబ్ కలెక్టర్‌గా, నెల్లూరు జిల్లా జెసిగా పని చేశారు. ఇక పార్వతీపురం ట్రైబల్ వెల్ఫేర్‌లో కొన్ని సేవలు అందించి చివరగా అనంతపురం జిల్లా కలెక్టర్ పనిచేసి ఆయన బాపట్ల జిల్లాకు బదిలీపై వచ్చారు.







# పల్లెవనం పార్కుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జనార్ధన్, ఒడా ఛైర్మన్ రియాజ్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు మండల పరిధిలోని దేవరంపాడు గ్రామంలో రూ 85 లక్షలతో నిర్మించనున్న మెటల్ రోడ్డు, పల్లెవనం పార్కుకు శంకుస్థాపనలో ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్, జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, ఏఎంసి ఛైర్మన్ వెంకట్రావు, పార్టీ ముఖ్యనేతలు తదితరులు పాల్గొన్నారు.




# ఆహారంలో నాణ్యత పాటించాలి

## కలెక్టరేట్ ఎదురు అన్నా క్యాంటీన్‌ను తనిఖీ చేసిన జెసి గోపాలకృష్ణ

## ప్రెస్‌క్లబ్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన వైనం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పేద వారు భోజనం చేసే అన్నా క్యాంటిన్ ప్రదేశం, పరిసరాలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, సిబ్బందిని ఆదేశించారు. గురువారం రాత్రి జాయింట్ కలెక్టర్ గోపాల కృష్ణ, ప్రకాశం భవనం ఎదురుగా ఉన్న అన్నా క్యాంటిన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి, భోజన ఏర్పాట్లను పరిశీలించి పేద వారు భోజనం చేసే అన్నా క్యాంటిన్ ప్రదేశం, పరిసరాలు శుభ్రంగా వుండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ భోజనం చేస్తున్న ప్రజలతో మాట్లాడుతూ మీరు ఏమి పని చేస్తున్నారు. భోజనం ఎట్లా వున్నది తదితర వివరాలను ఆరా తీసారు. ఆవరణలో పారిశుద్ధ్యం, ప్లేట్‌లు వేడినీళ్ళతో శుభ్రం చేయడం, ఆహార నాణ్యత ఉండేలా చూడాలని, ఎటువంటి ఫిర్యాదులకు అవకాశం లేకుండా పనిచేయాలని సిబ్బందిని ఆదేశించారు.

### ప్రెస్ క్లబ్‌కు స్థల పరిశీలన

అనంతరం ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు సంబంధించి మీడియా ప్రతినిధుల విజ్ఞప్తిని పురస్కరించుకొని అన్నా క్యాంటిన్ ప్రక్కన ఉన్న ప్రదేశాన్ని జాయింట్ కలెక్టర్ గోపాల క్రిష్ణ పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ వెంట ఒంగోలు ఆర్డిఓ లక్ష్మి ప్రసన్న, మునిసిపల్ కమీషనర్ వెంకటేశ్వర రావు, తహసిల్దార్ మధుసూదన్‌రావు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గణనాథునికి ప్రత్యేక పూజలు

## రాజా పానగల్ రోడ్డులో అన్నదానం ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల, ఒడా ఛైర్మన్ రియాజ్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని రాజా పానగల్ రోడ్డు 4వ అడ్డ రోడ్డులో టీం గణేశా భారీ వినాయక మండపంలో టీం గణేశా కమిటీ ఆధ్వర్యంలో 5 వేల మందికి పైగా భారీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్‌లు పాల్గొన్నారు. ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ చూడ చక్కని ప్రత్యేకమైన వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా, ప్రతిరోజు వైవిధ్య భరితమైన కార్యక్రమాలతో అత్యంత భక్తి శ్రద్ధలతో కార్యక్రమాలను నిర్వహిస్తూ ఈ రోజున భారీ స్థాయిలో అన్నదానం ఏర్పాటు చేసిన తూము సుబ్బారావు బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాచగొర్ల వెంకట్రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, ఒంగోలు నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండారు మదన్, మాజీ ఏ.ఎం.సి చైర్మన్ సింగరాజు రాంబాబు, తూము రాజేష్, కుర్రా ప్రసాద్‌బాబు, పోతంశెట్టి దుర్గాప్రసాద్, పాలూరు వెంకటేశ్వర రెడ్డి, తూము వెంకటేశ్వర్లు, పత్తి స్వామి, మాదాసు వంశీకృష్ణ, ఉండవల్లి రాజేష్, తూము బాలకృష్ణ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## యూరియా వాడకంపై రైతులకు అవగాహన



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఖరీఫ్ లో సాగు చేస్తున్న పైరులకు యూరియా(నత్రజని)వాడకంలో రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయ అధికారి బి బ్రహ్మ రెడ్డి రైతులకు తెలిపారు.మండలంలోని భట్టిప్రోలు, కోనేటి పురం గ్రామాల్లో గురువారం యూరియా పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి బి.బ్రహ్మారెడ్డి యూరియా గురించి రైతులకు అవగాహన కల్పించారు. మండలంలో యూరియా సమృద్ధిగా లభిస్తున్నప్పటికీ, యూరియాకు ప్రత్యామ్నయంగా నానో యూరియా వాడుకోవటం ద్వారా ఉండే ప్రయోజనాలను వివరించారు.నానో యూరియా అర లీటరు ధర రూ 250లు గా ఉంటుందనీ,పిచికారీ చేసుకోవటం కూడా సులభం మని ఆయన అన్నారు.45 కేజీల యూరియా బస్తా లో ఉండే పోషకాలు అన్నీ అరలీటరు నానో యూరియా డబ్బాలో ఉంటాయన్నారు.యూరియా గుళికల కంటే ద్రవ రూపాలలో ఉండే నానో యూరియా మొక్కలకు బాగా అంది పైర్లు బాగుంటా యని తెలిపారు.నానో యూరియాను మొక్క ఆకుల మీద పడే విధంగా స్ప్రే చేసుకోవాలని సూచించారు.రైతులు అందరూ సంప్రదాయ యూరియా బదులు నానో యూరియాను వాడటం అలవాటు చేసుకోవాలనికోరారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ సిబ్బంది,మరియు రైతులు పాల్గొన్నారు.




## బాల్ బ్యాడ్మింటన్ జట్టుకు శిక్షణ ముగింపు

నగరం, మేజర్ న్యూస్: రాష్ట్ర స్థాయి 10వ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో తలపడేందుకు మండల కేంద్రమైన నగరం బాలయేసు ఇంగ్లీషు మీడియం హైస్కూలులో ఉమ్మడి గుంటూరు జిల్లా బాలికల జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ జట్టుకు గత వారం రోజులుగా ఇస్తున్న శిక్షణా బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ సజీవ మాట్లాడుతూ తమ పాఠశాలలో శిక్షణా శిబిరం ఏర్పాటు చేయటం ఆనందంగా ఉందని, క్రీడాకారులకు ఎల్లవేళలా సహాయ సహకారాలందిస్తామన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన పాఠశాలల వ్యాయామోపాధ్యాయుడు వైవి గోపయ్య మాట్లాడుతూ నేడు అనగా శుక్రవారం నుంచి అనంతపురం జిల్లా, రామాపురం మండలం, బత్తులపల్లిలో రాష్ట్ర స్థాయి 10వ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ సూనా, ముత్తుపల్లి జడ్పి హైస్కూలు పిడి ఆంజనేయులు, సెక్రటరీ షేక్ మీరావలి, ఆర్థిక వనరులు సమకూర్చిన చందనం శ్రీనివాసరావు, చింతల శ్రీకాంత్, ఎన్. శ్రీనివాసరావు, కాగితాల సుధీర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి రైతుకు యూరియా అందిస్తాం: వ్యవసాయ అధికారి


నిజాంపట్నం, మేజర్ న్యూస్: మండలంలో 10 రైతుసేవా కేంద్రాలతో పాటు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలలో ఇప్పటికే 300 మెట్రిక్ టన్నుల యూరియా ని రైతులకు పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయరాజు తెలిపారు. గురువారం మండలంలోని గరువు పాలెం, కళ్లిపాలెం రైతు సేవా కేంద్రాలలో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏవో విజయరాజు మాట్లాడుతూ అధికంగా యూరియా వాడటం వలన కలిగే నష్టాలను గురించి వివరిం చారు. మొదట విడతలో బొర్రావారిపాలెం, మరియు గరువు పాలేనికి పది మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే వచ్చిందని ఆ గ్రామాలకు ఇంకా యూరియా అవసరం ఉందని సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినట్లు చెప్పారు. రైతులెవ్వరు ఆందోళన చెందవద్దని అందరికీ యూరియా సరిపడేలా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వారి సోదరుడు శివప్రసాద్ రైతులందరికీ కావలసిన యూరి యాను మండలానికి తీసుకు వస్తారని ఆయన తెలియజేశారు. కూచినపూడి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు దాసరి వెంకటేశ్వరరావు (డివిఆర్), విఏఏలు సుధారాణి, సౌందర్య, రైతులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.







## పండుగ వాతావరణంలో ఎమ్మెల్యే ఆనందబాబు పుట్టినరోజు



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: మాజీ మంత్రి వేమూరు శాసనసభ్యులు నక్కఆనంద బాబు జన్మదిన వేడుకలు బుధవారం రాత్రి నియోజకవర్గ కేంద్రమైన వేమూరు లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పండుగ వాతావరణం లో నిర్వహించారు. వేమూరులో పార్టీ శ్రేణుల మధ్య జరిగిన జన్మదిన వేడుకల్లో ఆనందబాబు పాల్గొని జన్మదిన కేకును కట్ చేశారు ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఆయన కలుసుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.వేమూరులో వేణుగోపాలస్వామి దేవాలయం వద్ద నుండి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పూల రథం పై నిల్చుని పార్టీ శ్రేణులకు,ప్రజలకు అభివాదం చేస్తూ భారీ ర్యాలీగా ఎన్టీఆర్ పుర వేదిక వద్దకు చేరుకుని జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.ర్యాలీలో కనక తప్పెట్లు, బాణసంచా,డిజె సౌండ్ లతో పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే ఆనందబాబును ఎన్టీఆర్ పుర వేదిక వద్దకు తీసుకువచ్చారు. జన్మదిన వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పుర వేదిక వద్ద మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు అధ్యక్షతన జరిగిన సభలో ఏర్పాటు చేసిన భారీ కేకును ఆనందబాబు కట్ చేసి పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి గంగాధర్,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,భట్టిప్రోలు మాజీ మండల వైస్ ఎంపీపీ యడ్ల జయ సీలరావు,గ్రేస్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ కైకేపల్లి షాలేం రాజు,మండల పార్టీ అధ్యక్షులు కుచ్చళ పాడు సర్పంచ్ గాజుల వెంకటసుబ్బయ్య,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిషోర్,రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మోటూరు పుణ్య శ్రీనివాసరావు,వేమూరు పెరవలి,వరాహాపురం పిఏసిఎస్ ల అధ్యక్షులు ఊసా రాజేష్,ఉక్కుర్తి నాగయ్య,బొల్లిముంత నాగ కుమార్,పార్టీ నాయకులు,వాకా శేషుబాబు,దాది లక్ష్మణరావు,మన్నే పసి,దోప్పలపూడి సుధాకర్,మాజీ ఎంపీటీసీ బెల్లంకొండ వెంకటేశ్వర్లు,వేల్పుల రవి ప్రసాద్,కంభం సుధీర్,లంకోజి మల్లేశ్వరరావు, వెంకటేశ్వరరావు కుంచె,బిజెపి నాయకులు యాక్ తలి బేగ్,నియోజకవర్గంలోని వివిధ మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తల తో పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## డాక్టర్ వీరవరప్రసాద్ చిరస్మరణీయులు: తూనుగుంట్ల



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు గ్రామంలో 40 వసంతాలు పైగా వైద్య సేవలు అందించి ప్రజల హృదయాలలో చెరగని చోటు వేసుకున్న డాక్టర్ గోగినేని వీర వరప్రసాద్ చిరస్మరణీయులని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూ నుగుంట్ల సాయిబాబా అన్నారు.ఈనెల 1వ తేదీ మృతి చెందిన డాక్టర్ వీర వర ప్రసాద్ దశ దినం సందర్భంగా గురువారం జరిగిన కార్యక్రమంలో భట్టిప్రోలు గ్రామానికి చెందిన పలువురు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ 1967లో భట్టిప్రోలు లో వైద్య సేవలు ప్రారంభించి అతి తక్కువ ఖరీదు తో వైద్య సేవలు అందించి పేద వర్గాల కు అత్యంత ప్రేమ పాత్రుడయ్యాడన్నారు. ఆయన తన యులు ముగ్గురిని వైద్య వృత్తిలో నిష్ణాతులను చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తిరువీదుల ఆంజనే యులు (ఆర్.ఎం.పి), తూనుగుంట్ల మల్లికార్జున రావు(చినబాబు), ఆత్మూరి వాలే శ్వరరావు, మానేపల్లి సుబ్బారావు,తమ్మన రమేష్ బాబు, బూర్లే రామ ప్రసాదు,బొలిశెట్టి వెంకటేశ్వ రరావు,ఆత్మూరి మురళి సూర్య ప్రకాశరావు (మురళి),ఆలపాటి ఉపేంద్ర, ఆలపాటి సురేంద్ర,ఆత్మూరి ఉదయ వెంకట సుధీర్ కుమార్,డొక్కు శ్రీనివాసరావుల తో పాటు పలువురు భట్టిప్రోలు గ్రామస్తులు పాల్గొని చిత్రపటం వద్ద పూలు జల్లి ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు.

## మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక



భట్టిప్రోలు,మేజర్ న్యూస్:మండల కేంద్రమైన భట్టిప్రోలులోని టి.యం. రావుఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆదేశాల మేరకు భట్టిప్రోలు మండల స్థాయి క్రీడా కారుల ఎంపిక కొరకు పోటీలను గురు వారం ప్రారంభించారు. ఈ పోటీలను భట్టిప్రోలు మండల ఎం.పి.పి దా వూరి వెంకట లలిత మల్లేశ్వరరావు ప్రారంభిం చారు.ముఖ్య అతిథిలుగా ఎంఈఓ నీలం దేవరాజ్,సర్పంచ్ ధారా రవి కిరణ్మయి చెన్న య్య, ఉపసర్పంచ్ బూర్లె రామ ప్రసాదు, కరస్పాండెంట్ పులికొండ మల్లిఖార్జున రావులు పాల్గొన్నారు .మండలం గాని 7 జిల్లా పరిషత్ మరియు ఎయిడెడ్ ఉన్నత పాఠశాలల విద్యా ర్థులు,పిడి మరి యు పి ఈటిలు పాల్గొన్నారు. అండర్-14 మరియు అండర్-17 బాల బాలికలకు రన్నింగ్,షార్ట్ పుట్, డిస్కస్ త్రో మొ దలైన అథ్లెటిక్స్ ఈ వెంట్స్ లో పోటీలు నిర్వహి ంచడం జరిగింది. ఈ పోటీలలో 100 మంది బాల,బాలికలు పాల్గొన్నారు. నిర్వహ ణలో మండల కో ఆర్డినేట ర్లు శ్రీనివాసరావు, మహ మ్మద్ అనూల్ హక్, జివివిఎస్ నాగేశ్వర రావు, వాకా హరిప్రసాద్, వీర్ల శ్రీనివాసరావు, పడమట బాబు, శ్రీనివాసులరెడ్డి,కె.లక్ష్మి, ఆర్ వి పద్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందులూరి రామకోటే శ్వరరావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.కే కోటేశ్వరమ్మ, బెల్లంకొండ శ్రీనివాసరా వులు కార్యక్రమాన్ని పర్యావేక్షిం చారు.శుక్రవారం కబాడీ మరియు వాలీబాల్ పోటీలు నిర్వహించ బోతాయని కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు తెలియజేశారు.

## బెల్లం నాయుడుకు సత్య నివాళి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చింతలపాలెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బెల్లం సత్యనారాయణ అతని సోదరుడు బెల్లం నాయుడు కారులో అదుపుతప్పి ప్రమాదవశాత్తు మృతి చెందారు. అయితే గురువారం రాష్ట్ర మార్కెటింగ్ బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య మృతిచెందిన బెల్లం నాయుడు మృతదేహానికి నివాళులు అర్పించారు. ఇలా జరగటం దురదృష్టకరమని ఆయన బెల్లం కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి తెలిపారు. అదే మాదిరిగా కొండేపి నియోజకవర్గ మాజీ వైసీపీ సమన్వయకర్త డాక్టర్ మాదాసి వెంకయ్య మృతదేహాన్ని పూలమాలవేసి నివాళులర్పించారు.



## పిల్లల రక్షణ కోసమే ఫోక్సో చట్టం

చుండూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: పిల్లల రక్షణ కోసమే ప్రభుత్వం ఫోక్సో చట్టాన్ని అమలు చేస్తున్నదని చుండూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ శకుంతలన్నారు. గురువారం యాడ్లపల్లి హైస్కూల్లో మిషన్ శక్తి సంకల్ప కార్యక్రమంలో భాగంగా ఫోక్సో చట్టం బాల్య వివాహాల నిర్మూలనపై సూపర్వైజర్ శకుంతల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది.ఈ సమావేశంలో సూపర్వైజర్ మాట్లాడుతూ చట్టం 2012 అనేది 18 సంవత్సరాల లోపు పిల్లలపై లైంగిక వేధింపులు దుర్వినియోగం మరియు లైంగిక నేరాలను నివారించటానికి ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక చట్టం అన్నారు. ఈ నేరాలకు పాల్పడిన వ్యక్తులపై ఒక సంవత్సరం లోపు విచారణ జరిపి శిక్షణ అమలు చేస్తారన్నారు.18 సంవత్సరాల లోపు వివాహం చేయకూడదన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, అంగనవాడి కార్యకర్తలు నాగేంద్రమ్మ, చెంచులక్ష్మి, అనూష, భ్రమరాంబ ,శివ పార్వతి,శాంతకుమారి, హైమావతి, వెంకటేశ్వరమ్మ, మహాలక్ష్మి, విద్యార్థి,విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు క్రీడాదుస్తులు అందజేత

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం ఉదయం పూర్వవిద్యార్థులు క్రీడాదుస్తులు అందించారు. త్వరలో జరగనున్న మండల స్థాయి ఆటల పోటీల్లో పాల్గొనే విద్యార్థుల కోసం క్రీడాదుస్తులు అవసరం అయ్యాయి. ఇదే పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు యూసఫఖాన్, స్టాంప్ వెండర్ చిన్ని వీరయ్య, అద్దంకి తాలూకా ఎన్జీవో సంఘ అధ్యక్షులు గద్దల కిరణ్ కుమార్ తోపాటు ప్రధానోపాధ్యాయురాలు డోలా సువర్ణ పద్మావతి పిఈటి కరిముల్లా ఖాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మొత్తం 20 మంది క్రీడాకారులకు రూ.12 వేలతో ఈ క్రీడాదుస్తులు సమకూర్చినట్లు పూర్వవిద్యార్థులు తెలిపారు.

# వివాదస్పద ఫ్లెక్సీలు, ప్లకార్డులపై కఠిన చర్యలు తీసుకుంటాం: ఎస్పీ దామోదర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఫ్లెక్సీలు, ప్లకార్డుల రూపంలో విద్వేషపూరిత వ్యాఖ్యలు, అనుచిత పదజాలంపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ హెచ్చరించారు. గురు వారం పత్రికా ప్రకటన ద్వారా పలు విషయాలు సూచించారు. ఇటీవల కాలంలో ప్రకాశం జిల్లాలో ఫ్లెక్సీ పోస్టర్స్, ప్లకార్డుల రూపంలో కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలు, సమాజంలో వర్గాల మధ్య విద్వేషాలను రేకెత్తించే విధమైన భాష ప్రయోగం, అసభ్యకర వ్యాఖ్యలు కనిపించడం నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ పలు సూచనలు తెలియజేసింది. శాంతిభద్రతలను పరిరక్షించేందుకు, మతసామర స్యాన్ని కాపాడటానికి ఈ విధమైన ప్రవర్తనను నేరంగా పరిగణిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ కిందివిధంగా ఫ్లెక్సీ డిజైన్, ప్రింటింగ్ సంస్థలకు మరియు ప్రజలకు పలు సూచనలు తెలియజేశారు. ఫ్లెక్సీలలో కుల, మత, సామాజిక వైషమ్యాలను రెచ్చగొట్టే విధంగా ఎటువంటి విషయాలు ఉండరాదు. ఫ్లెక్సీ పోస్టర్లలో ఎటువంటి వర్గ విద్వేషాలను ప్రోత్సహించే పదాలు, వ్యాఖ్యలు ఉండరాదు. వ్యక్తిగత దూషణలు, అసభ్యపదజాలం, ఇతరుల గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్య లు ఫ్లెక్సీలలో వాడితే అది నేరంగా పరిగణించబడుతుంది. అలాంటి ఫ్లెక్సీలకు బాధ్యత వహించిన వ్యక్తిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయడం జరుగుతుంది. ఫ్లెక్సీ రూపకల్పన చేసే ప్రతి డిజైనర్, ముద్రణ సంస్థ తమ బాధ్యతను గుర్తుంచు కోవాలి. కస్టమర్ అడిగినదాన్ని ప్రింట్ చేయ కూడదు. ప్రతి పదం, ప్రతి వాక్యం పర్యవసానాలను కలిగి ఉంటుంది. సామాజిక చైతన్యం కలిగి ఉండే అంశాలను మాత్రమే ప్రచారం చేయాలి కానీ, ఇతరులను ఉద్దేశపూర్వకంగా నిందించే విధంగా ఉండకూడదు. యువత, రాజకీయ కార్యకర్తలు, సంఘ సంస్థలు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవాలి. తమ అభిప్రాయాలను వ్యక్తీకరిం చేటప్పుడు శాంతియుత మార్గాలు ఎంచుకోవాలి. ఇదే సమయంలో సోషల్ మీడియా లో కూడా ఇలాంటి ఫ్లెక్సీలను షేర్ చేయడం, వాటిని ప్రోత్సహించడం వంటి చర్యలు కూడా నేరాలలోకి వస్తాయని గుర్తించాలి. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించాలి. శాంతియుత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరి సహకారం అత్యవసరం. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ ఏఆర్ దామోదర్ హెచ్చరించారు.





## ఏపిఆర్ఎస్ఎ నూతన కమిటీ ఎన్నిక

చీరాల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ చీరాల రెవిన్యూ డివిజన్ యూనిట్ ఎన్నికలు చీరాల ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ ఎన్నికలకు శివరామకృష్ణ, బి.ఓంకార్‌లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు గా చీరాల ఎమ్మార్వో కె.గోపీక్రిష్ణ, సహాధ్యక్షులు వి.వి.సుబ్రహ్మణ్యం, ఉపాధ్య క్షులు రఘవరావు, శివశ్రీను, నారాయణమ్మలు ముగ్గురిని ఎన్నుకొన్నారు. సెక్రటరీ సురేష్‌బాబు, జాయింట్ సెక్రటరీలుగా భాగ్యరాజు, రమేష్, కృష్ణతేజలను ఇక కోశాధికారి శ్రీనివాసులతో పాటు ఈసీ, డీసి సభ్యులను ఎన్నుకున్నారు నూతన కమిటీకి పలువురు ఉద్యోగుల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్యనారాయణ, జిల్లా స్పోర్ట్స్ సెక్రటరీ అర్జున్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీకాంత్, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుకదిబ్బతో ప్రయాణీకులకు ఇక్కట్లు



వేటపాలెం, మేజర్‌న్యూస్: ఆమోదగిరిపట్నం హెచ్‌పి పెట్రోల్ బంక్ వెనుక ఎస్సీ కాలనీ రోడ్డులో రోడ్డుకి అడ్డంగా పోసిన ఇసుక దిబ్బ వలన స్కూలుకు వెళ్లే విద్యార్థుల నుండి పనులకు వెళ్లే పెద్దవాళ్ల వరకు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుమీద అడ్డుగా ఉన్న ఇసుక వల్ల ఎదురుగా వచ్చే పెద్ద వాహనాలు నుండి తప్పుకునే క్రమంలో ప్రమాద పరిస్థితులు ఎదురౌతున్నా యని ఎస్సీ కాలనీవాసులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక దిబ్బను తొలగించి ప్రమాదాలు నివారించవలసిందిగా వారు కోరుతున్నారు.

## ఉచిత వైద్య శిబిరం



కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు బోయపాలెం, ముగ్గుబావి వీధిలో విషజ్వరాలు వ్యాపించడం వలన ప్రజలు తీవ్ర అనారోగ్యాలతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి సూచనల మేరకు గురువారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ ఫణికుమార్ 200 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ప్రస్తుతం వర్షాకాలం అయినందున పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తెలిపారు. కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, వార్డు అధ్యక్షులు ఎంవి సుబ్బయ్య, రాష్ట్ర ఐటీడీపీ ఉపాధ్యక్షులు షేక్ జంషీర్ అహ్మద్, షేక్ గయాజ్, క్లస్టర్ ఇంచార్జ్ బుల్లా బాలబాబు, షేక్ అఫ్రిది, నీలిశెట్టి అంజి, నాగ, సచివాలయం సిబ్బంది, కెవిఎస్ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గ్రీనరీ, బ్యూటిఫికేషన్ డైరెక్టర్‌గా ముమ్వల సుబ్బయ్య



పొదిలి, మేజర్‌న్యూస్:రాష్ట్ర గ్రీనరీ, బ్యూటిఫికేషన్ డైరెక్టర్ గా బిజెపి సీనియర్ నాయకులు స్వర్గీయ ముమ్వల శ్రీహరి కుమారులు సీనియర్ బిజెపి నాయకులు ముమ్వల సుబ్బయ్య నియమితులయ్యారు. ఆది నుండి బిజెపి పార్టీలో ఉంటూ పార్టీ అభివృద్ధి, పటిష్టతకు కృషి చేస్తూ, ఒకే జెండా అజెండాతో ముందుకు సాగిన ముమ్వల సుబ్బయ్యకు పదవి రావడం పట్ల ఆయన అభిమానులు, శ్రేయోభి లాషులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. సుబ్బయ్యకు పదవి రావడం పట్ల పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ సంద ర్భంగా ముమ్వల సుబ్బయ్య సోదరుడు మానవతా చైర్మన్ ముమ్వల పార్థసారథి, ప్రముఖ బిల్డర్ మాల కొండయ్య, లాడ్జిల యజమాని రామిరెడ్డి లు ముమ్వల సుబ్బయ్యను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు.

## ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న రమేష్‌బాబు

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి ఆర్టీసి డిపో నందు జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా శాఖ కమిషనర్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ ద్వారకా తిరుమలరావు, ఏపీఎస్ఆర్టీసీ నెల్లూరు జోన్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి చేతులమీదగా ఉత్తమ ఉద్యోగి(కండక్టర్) అవార్డును గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబుకు అందజేశారు. అవార్డు అందుకున్న రమేష్ బాబును డియం సయనాబేగం, తోటి ఉద్యోగులు అభినందించారు.



## సెయింట్ ఆన్స్‌లో బిజినెస్ ఎనలిటిక్స్‌పై వర్క్‌షాప్

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధి లోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో ఎంబీఏ విభాగం రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు బిజినెస్ ఎనలిటిక్స్‌పై మూడు రోజులు వర్క్ షాప్‌ను గురువారం ప్రారంభించినట్లు కళాశాల కార్యదర్శి మనుమల రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్.లక్ష్మణరావు తెలిపారు. ఎం.బి.ఎ విభాగం వారి ఆధ్వర్యంలో బుధవారం నుండి శుక్రవారం వరకు ఎం.బి.ఎ 2వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు బిజినెస్ ఎనలిటిక్స్‌పై వర్క్ షాపును నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జగదీష్ బాబు తెలిపారు. ఈ వర్క్ షాపును డాక్టర్ కె.శివనాగేశ్వర రావు, డేటా సైన్స్, మాజిక్ టెక్ సొల్యూషన్స్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఎం.బి.ఎ విభాగాధిపతి డాక్టర్ ఆర్.ఇమ్మానుయేల్ తెలిపారు. ఆధునిక కంపెనీలు ప్రస్తుత డేటా ఆధారము చేసుకొని రాబోయే కాలంలో కంపెని అభివృద్ధి కొరకు సరి అయినా నిర్ణయాలను తీసుకోవడానికి బిజినెస్ ఎనలిటిక్స్ ఎంత గానో తోడ్పతుందని తెలిపారు. ఈ వర్క్ షాపులో కంపెనీల డాటాను తయారు చేయటం మరియు అవసరాలకు తగిన విధముగా డేటాను రూపొందించటముపై అవగాహన కల్పించి దానిపై ప్రయోగాలను నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ వర్క్ షాపులో ఎం.బి.ఎ విభాగం అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొంటున్నారు.



## 80శాతం రాయితీపై డ్రోన్‌లను సద్వినియోగం చేసుకోండి



పంగులూరు, మేజర్ న్యూస్: ప్రభుత్వం 80 శాతం రాయితీతో అందిస్తున్న కిసాన్ డ్రోన్ లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని కొండమంజులూరు గ్రామంలోని శ్రీ ఆంజనేయ కిసాన్ గ్రూప్ కు 80% రాయితీపై డ్రోగ్ డ్రోన్ కంపెనీ వారి కిసాన్ డ్రోన్ పంపిణీ చేశారు. దీని పూర్తి ఖరీదు 9.80 లక్షల గాను 7.80 లక్షలు రాయితీతో గ్రూప్ సభ్యులైన రావుల సాంబశివ రావు, రావులరవిబాబు, కొలక లూరు ఏసయ్య అజయ్‌బాబు, వెంక టేశ్వర్లకు అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రైతులకు పురుగు మందుల ఆదా, నీటి వాడకం తక్కువ సమయంలో సరైన మోతాదులో పైరుపై పిచికారి చేయడం వలన పురుగులు, తెగుళ్ళ సమర్థవంతంగా నివారించ వచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్, కంపెనీ ప్రతినిధి లీలా, నాయకులు చింతల సహదేవుడు, రావుల వెంకటేశ్వర్లు రైతులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని కార్యదర్శి శివారెడ్డి తనిఖీ

ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉలవపాడు శాఖ గ్రంథాలయాన్ని ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి జి.వి శివారెడ్డి గురువారం తనిఖీ చేశారు. గ్రంథాల యానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయ అభివృద్ధిలో భాగంగా ప్రతి కార్యక్రమాన్ని తప్పనిసరిగా చేయాలని, గ్రంథాలయ సెస్ కూడా సకాలంలో వసూలు అయ్యేలా సంబంధిత అధికా రులను కలవాలని సూచించారు. గ్రంథాలయం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్ర మంలో గ్రంథపాలకుడు దాసరి కోటేశ్వరరావు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

బల్లికురవ, మేజర్‌న్యూస్: అద్దంకి నియోజకవర్గంలో పలు మండలంలోని 61 లబ్ధిదారులకు గురువారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చిలకలూరిపేట క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అడిగి న వెంటనే సీఎం సహాయనిధి చెక్కులు మంజూరు చేసిన గొట్టిపాటి రవికుమార్‌కు లబ్ధిదారులకు కృతజ్ఞతలు తెలిపారు.



## బీచ్ ఫెస్టివల్‌ను విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే నర్రేంద్ర వర్మ

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా బాపట్ల సూర్యలంక బీచ్‌లో ఈనెల 26, 27, 28 తేదీలలో జరగనున్న బీచ్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫెస్టివల్‌ను పెద్ద వేడుకగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బీచ్ వద్ద జంగిల్ క్లియరెన్స్ పనులను త్వరగా చేయాలని ఆదేశించారు. సముద్ర తీరం ఇసుకలో రాళ్లు, ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. బాపట్ల నుంచి సూర్యలంక బీచ్‌కు వచ్చే రహదారికి ఇరువైపులా ఉన్న చిల్లకంప చెట్లను తొలగించాలన్నారు. యంత్రాలతో వేగంగా జంగిల్ క్లియరెన్స్ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## మానసిక వికలాంగుల సేవా కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ విజయ్




గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని మానసిక వికలాంగుల కేంద్రంలో సేవా కార్యక్రమం ఘనంగా జరిగింది. స్థానిక శ్రీ రంగ సాయి ఫిజియోథెరపీ క్లినిక్ వారు తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిజియో థెరపిస్ట్ పసుపులేటి విజయ్ మాట్లాడుతూ "ప్రపంచంలో అన్నదానం కంటే గొప్పదానం లేదు. ఆకలి తీర్చడం అంటే భగవంతుడికి సమర్పించిన పూజ వంటిది. నా తల్లిదండ్రుల పేరుమీద ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపడతాను. సమాజంలో ప్రతి ఒక్కరూ తమ స్థాయికి తగ్గట్టుగా సేవా కార్యక్రమాలు చేయాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు. కేంద్రంలోని బాధితులు, సిబ్బంది ఈ కార్యక్రమంపై ఆనందం వ్యక్తం చేస్తూ, ఇలాంటి సేవా తత్వం ప్రతి ఒక్కరికి ఆదర్శమని అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రజలు విజయ్ సేవా తపనను అభినందించారు.

# రైతులకు సరిపడా యూరియా నిల్వలు




కనిగిరి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో యూరియా కొరత లేదని రైతులు ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో రసాయనిక ఎరువులు వినియోగం, యూరియా నిల్వలపై ఫెర్టిలైజర్స్ డీలర్లు , అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యూరియా కుత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయించినా బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే సహించేది లేదని డీలర్లను హెచ్చరించారు. డీలర్లు సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడుగగా ఒంగోలు నుండి కనిగిరికి యూరియా వచ్చేసరికి రవాణా ఖర్చులు బాగా పెరిగాయని అందువల్ల ఒక్కొక్క బస్తా కు 30 రూపాయలు అదనంగా తీసుకుంటున్నామని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అధిక ధరలకు అమ్మవద్దని ఎమ్మెల్యే సూచించారు. వైసీపి తప్పుడు ప్రచారాలు రైతులు నమ్మవద్దని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, ఏఓ షేక్ జైనులబ్దిన్, తహశీల్దార్ ఏవి రవి శంకర్, సిఎస్ పురం సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, ఫెర్టిలైజర్స్ డీలర్లు పాల్గొన్నారు.

## మానం సుబ్బారత్నంకు గొట్టిపాటి లక్ష్మి నివాళి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వితలాపురం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు మానం రమేష్ బాబు సతీమణి మానం సుబ్బారత్నం ఇటీవల మృతి చెందగా గురువారం సుబ్బరత్నం దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని కీ.శే.మానం సుబ్బారత్నం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ. ఈ కార్యక్రమంలో తాళ్లూరు మండల ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు, మండల పార్టీ అధ్యక్షులు మేడగం వెంకటేశ్వర రెడ్డి, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, నాటక అకాడమీ డైరెక్టర్ బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి. తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు, క్లస్టర్ ఇంచార్జ వెంకట్రావు, సాగర్, పిన్నిక రమేష్, షేక్ కాలేశా వలి, సొసైటీ అధ్యక్షులు గొంది రమణారెడ్డి, వి.సుబ్బయ్య, ఐ.శ్రీనివాస్ రెడ్డి, కళ్యాణ్ చక్రవర్తి, డానీ, మండలంలోని టిడిపి సీనియర్ నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, క్లస్టర్లు, యూనిట్, బూత్ ఇంచార్జిలు, కార్యకర్తలు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్రను కలసిన కూటమి నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు గురువారం ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నందు ఎమ్మెల్యేను కలిసిన నాయకులు మండలంలోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకులతో మాట్లాడుతూ మండలంలో రైతు సమస్యలు ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషిచేస్తానని అదేవిధంగా మండలంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి గ్రామాల్లో ప్రజలకు వివరించి సమన్వయంగా పనిచేయాలని మండల అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేను కలిసినవారిలో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, మాజీఅధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, యన్.సి.మాలకొండయ్య, ఏ.రామకృష్ణం రాజు,మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం, సొసైటీచైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు బి.వెంకటాద్రి, సర్పంచ్ శ్రీరాంపద్మావతి, యువనేత మన్నేపల్లి కార్తీక్ నాయుడు, ఎఎంసి డైరెక్టర్ బి.వి.రమణ, మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## సుబ్బారత్నంకు నివాళులర్పించిన శిద్ధా సుధీర్

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని విటలాపురంలో సీనియర్ టీడీపి నాయకులు మానం రమేష్ సతీమణి సుబ్బారత్నం పెద్ద కర్మ కార్యక్రమానికి హాజరై రమేష్‌ని పరామర్శించి సుబ్బారత్నం చిత్రపటానికి యువనేత శిద్దా సుధీర్ బాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## విద్యార్థులు ఇష్టపడి చదవాలి

**- ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర**

కనిగిరి, మేజర్‌న్యూస్: విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మండలంలోని గురవాజిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పారిశ్రామిక వేత్త నాదెళ్ల తిరుపతిరావు ఆర్థిక సహకారంతో నిర్మించనున్న భోజనశాలకు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి గురువారం భూమి పూజ చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తున్నదని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం క్రింద కుటుంబలో ఎంత మంది ఉన్నా పరిమితులు లేకుండా 15 వేలు చొప్పున ఇవ్వడం జరిగిందన్నారు. పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు .అనంతరం ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానించారు .అలాగే పాటశాలలో పదవ తరగతిలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు నాదెళ్ల తిరుపతిరావు సహకారంతో ఎమ్మెల్యే చేతుల మీదుగా లక్ష రూపాయలు నగదు బహుమతులు అందజేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటా వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు కొండా కృష్ణారెడ్డి, టీడీపి నాయకులు నంబుల వెంకటేశ్వర్లు, ఎమ్ చెంచిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఆంధ్రులకు అండగా లోకేష్: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: తెలుగు వారు ఎక్కడ ఏ ఆపదలో ఉన్న అడ్డుగోడ టిడిపినిలుస్తుందని, నేపాల్‌లో చిక్కుకున్న ప్రజలను క్షేమంగా గమ్యం నికి చేర్చేందుకు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి మరువలేనిదని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. ఆమె మాట్లాడుతూ నేపాల్లో చిక్కుకున్నటువంటి తెలుగు వారందరినీ మంత్రి నారా లోకేష్ కృషితోనే స్వస్థలాలకు తీసుకురావడం జరుగుతుందని అన్నారు. తెలుగు వారు ఎక్కడ ఏ ఆపదలో ఉన్న, ఆపద అనే పదానికి అడ్డుగోడగా నిలిచి తెలుగు ప్రజలందరినీ సురక్షితంగా స్వస్థలాలకు చేరుస్తున్నటువంటి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అని అన్నారు.నేపాల్‌లో జరుగుతున్నటువంటి మారణ హోమంలో తెలుగువారు చిక్కుకున్నారనే విషయం తెలిసిన వెంటనే క్షణం కూడా ఆలస్యం చేయకుండా తక్షణమే అనంతపురం పర్యటన రద్దు చేసుకుని అమరావతిలోని సచివాలయానికి వెళ్లి రియల్ టైం గవర్నెన్స్ రూమ్ ని కమాండ్ కంట్రోల్ రూమ్‌గా మార్చి వేగవంతంగా చర్యలు చేపట్టారనీ అన్నారు.బాధితులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ వారికి ధైర్యం చెప్పి, లోకేషన్ కోఆర్డినేటర్లతో రూట్ మ్యాప్ సిద్ధం చేయించి, ఢిల్లీలోని ఏపీ భవన్లో హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం ద్వారా సహాయక చర్యలు చేపట్టి ఆహారం త్రాగునీరు ఇబ్బందులు లేకుండా చేయడం జరిగిందని డాక్టర్ లక్ష్మి అన్నారు. మన రాష్ట్రంలో ఒక నాయకుడు ఉన్నాడు ఆంధ్ర ప్రజలు నేపాల్ లో చిక్కుకున్న ఘటనపై నోరు మెదపక పోవడమే కాకుండా, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే వ్యాఖ్యలు చేస్తూ తన ఉనికిని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారని డాక్టర్ లక్ష్మి అన్నారు.

# పేదరికం లేని సమాజ నిర్మాణమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉంటా: ఎమ్మెల్యే ఇంటూరి**

**రూ.25 లక్షలతో నూతన సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**

ఉలవపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పేదరికం లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పరి పాలన చేస్తున్నారని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని కరేడు పంచాయతీ పరిధిలోని బట్టి సోమయపాలెం,అలగా యపాలెం గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 25లక్షలతో సి.సి రోడ్ల పనులకు శాసనసభ్యులు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరేడు పంచా యతీ అభివృద్ధి తన వంతు బాధ్యతగా నిర్వహిస్తున్నానని, పంచాయతీ ప్రజలు తనను మంచి మెజారిటీతో ఆశీర్వదించారని వారి రుణం ఎప్పటికీ మర్చిపోలేనని ఎమ్మెల్యే చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా పని చేసిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చిన్నాభి న్నం చేసినప్పటికీ ఇప్పుడు అనుభవ జ్ఞులైన రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి సార ధ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం పరుగులు పెట్టి స్తున్నారని తెలిపారు. గత ఏడాది పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నిధులతో సి.సి రోడ్లు నిర్మించామని, రాష్ట్రంలో గత సార్వత్రిక ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని నిర్వహిస్తున్నామని, రాష్ట్ర యువ నాయకులు మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేస్తున్నారని,దేశంలోని ఐటీ కంపెనీలను రాష్ట్రం వైపు తీసుకొచ్చి రాష్ట్రంలోని నిరుద్యోగ యు వతకు ఉద్యోగాలు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తు న్నారని చెప్పారు. ప్రజలతో కలిసి రామాలయంలో పూజలు నిర్వహించారు. ముందుగా విచ్చేసిన ఎమ్మెల్యేకి గ్రామస్తులు మహిళలు పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, ఎంపీడీఓ సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నేలటూరి ఆదాం, పార్టీ నాయకులు పోలుబోయిన శ్రీనివాసులు, మెట్ట శ్రీనివాసులు రెడ్డి, రాంబాబు, అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు గొట్టిపాటి లక్ష్మీ భరోసా



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని నాగంబోట్ల పాలెం గ్రామ పంచాయతీలోని అయ్యాలపాలెం లో ఇటీవల వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా గొడవలు జరుగగా గురువారం అయ్యాలపాలెం గ్రామంనకు వెళ్లి గొడవకు గల కారణాలు, ప్రస్తుత పరిస్థితి స్వయంగా తెలుసుకుని టిడిపి నాయకులను, కార్యకర్తలను పరామర్శించి తెలుగుదేశం పార్టీ, నేను ఎప్పుడు మీకు అండగా ఉంటాను అని కార్యకర్తలకు భరోసా ఇచ్చిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు మేడగం వెంకటేశ్వర రెడ్డి, నాగంబోట్ల పాలెం గ్రామ పంచాయతీలోని టిడిపి నాయకులు, మండల టిడిపి నాయకులు, క్లస్టర్లు, యూనిట్, బూత్ ఇంచార్జిలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గుజరాత్ పర్యటనలో ఒంగోలు జనసేన కార్పొరేటర్లు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు జనసేన కార్పొరేటర్లు గుజరాత్ పర్యటనలో ఉన్నారు. మాజీ మంత్రి, జనసేన రాష్ట్ర నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జనసేన కార్పొరేటర్లు కుటుంబ సభ్యులతో గుజరాత్ పర్యటనలో వెళ్లారు. ఈ క్రమంలో కుటుంబసభ్యులతో ఆనందంగా గడుపుతు న్నారు. గుజరాత్‌లోని పలు పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తున్నారు. ప్రస్తుతం అక్షరధామ్ ప్రాంతంలో కుటుంబ సభ్యులతో సరదాగా గడుపుతున్నారు.

## వైద్యశాఖలో ఉద్యోగ పదోన్నతులపై జెడి విచారణ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జేడి సునీల్ కుమార్ విచారణ చేపట్టారు. ఏఎన్ఎం నుండి ఎపిహెచ్ఏ ఉద్యోగ పదోన్నతిలో అవకతవకలు, అవినీతి అక్రమాలు జరిగాయని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిళ్లా చెన్నయ్య ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ టి. కృష్ణ బాబుకి ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ఆయన ఆదేశాలతో వైద్య, ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ సునీల్ కుమార్ నాయక్ విచారణ నిమిత్తం ఒంగోలు శాఖా కార్యాలయానికి వచ్చారు. ఈ విచారణలో భాగంగా బిళ్ళా చెన్నయ్య తన వాదనలు వినిపించారు.

## పోలవరంలో విద్యుత్ శాఖ అధికారులు విచారణ



ముండ్లమూరు,మేజర్‌న్యూస్:మండలంలోని పోలవరం గ్రామంలో విద్యుత్ విజిలెన్స్ అధికారులు గురువారం విచారణ చేపట్టారు. ఆ గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన నంబూరి ఐక్రయ్య విద్యుత్‌షాక్‌తో మృతి చెందారు. ఆ కాలనీ కి చెందిన కొందరు ఇంటి గోడలకు విద్యుత్ సరఫరా అవుతుందని దీంతో పలువురు షాక్కు గురయ్యారని ఫిర్యాదు చేశారు. దీనిపై విద్యుత్ విజి లెన్స్ సీఐ బీటీ నాయక్ విచారణ చేపట్టారు. కాలనీలోనే పలువురిని ఆయన విచారణ చేశారు.ఆయన ఏమంటా విజిలెన్స్ అధికారులు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి జీవి మనుగడకు ప్రకృతే ప్రాణధారం






**వృక్ష, జంతు సంపదనను కాపాడుకోవాలి**

**జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో**

**అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్‌దండే**

**అటవీశాఖలో విధులు నిర్వహిస్తూ మరణించిన**

**వారి సేవలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి**

**సూర్య ప్రతినిధి బాపట్ల:** పర్యావరణ పరిరక్షణ తో పాటు చెట్లు, జంతువులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతి లాల్ దండే అన్నారు. గురువారం బాపట్ల మండలం,నగరవనం నందు బాపట్ల ఎంపి కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ జె.వి.వెంకట మురళి, అటవీ శాఖ సలహాదారులు మల్లిఖార్జున లతో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము – అటవీ శాఖ ఆధ్వ ర్యంలో జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతి లాల్ దండే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరవనం నందు జాతీయ అటవీ అమరవీరుల గుర్తుగా ఏర్పాటు చేసిన స్తూపమును అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జిల్లా కలెక్టర్, అటవీ శాఖ అధికారులు కలసి ప్రారంభించి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, చెట్లు, జంతు వులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 11న జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని, అటవీ సంరక్షణలో రాష్ట్రంలో రెడ్ శాండిల్ అటవీ ఉత్ప త్తులను రక్షణలో విధులు నిర్వహిస్తూ మరణించిన వారి స్మృతులను స్మరించుకోవడం జరుగుతుంద న్నారు. అటవీ శాఖలో సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణాలకు కోల్పోవడంతో వారి కుటుంబాలకు అటవీ శాఖ సపోర్టుగాఉండాలన్నారు. కుటుంబ సభ్యులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని చూచించారు. అటవీ శాఖలో పని చేస్తూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారి సేవలను గుర్తు చేసుకుంటూ వారి ఆశయాలకు అనుగుంగా పనిచేయాలన్నారు. అటవీ సంరక్షణ విధి నిర్వహణ లో మరణించిన వారిని స్మరించుకోవడం మన అందరి బాధ్యతని వారి కుటుంబాలను అన్ని విధా లుగా ఆదుకోవాల్సిన బాధ్యత అటవీ శాఖ పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికా రులు పి.వి.చలపతి,రాహుల్ పాంటే, శాంతిప్రియ పాంటే, శరవణన్, ఐ.కె.వి రాజు, చైతన్యకుమార్ రెడ్డి, ఎస్పీ తుషార్ డూడి, కె.వినోద్ కుమార్, అటవీ శాఖ సిబంది తదితరులు పాల్గొన్నారు.

## శాగం కొండారెడ్డిని పరామర్శించిన గొట్టిపాటి లక్ష్మీ



తాళ్లూరు, మేజర్ న్యూస్:మాజీ మండల పార్టీ అధ్యక్షులు శాగం కొండారెడ్డి అనారోగ్య కారణంగా హాస్పి టల్ నుండి ఇంటికి చేరు కున్నారు. విషయం తెలుసు కున్న దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ గురువారం వెలుగు వారి పాలెం గ్రామంలోని వారి ఇంటికి వెళ్లి పరామర్శిం చారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు మేడగం వెంకటేశ్వరరెడ్డి, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, సొసైటీ చైర్మన్ సమర, క్లస్టర్ ఇంచార్జ్ రాచకొండ వెంకట్రావు యాతం శ్రీనివాస్ రెడ్డి, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## చీరాలలో ఇసుకను అందుబాటులో తీసుకురావాలి: షేక్ జిలాని



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల నియోజకవర్గంలో ఇసు కను అందుబాటులోకి తీసుకు రావాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని అన్నారు. చీరాల తహసీల్దార్ కార్యాలయం వద్ద దళిత బహు జన పార్టీ ఆధ్వర్యంలో చీరాలలో ఇసుకను అందుబాటులో తీసుకురావాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిలాని మాట్లాడుతూ చీరాల నియోజకవర్గంలో ఇసుక కొరత కారణంగా భవన నిర్మాణం కార్మికులు, ఇసుకపై ఆధారపడి పనిచేసే అనేక మంది కూలిలు నేడు పనులు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. పనులు లేక రోజువారీ జీవనం కూడా కార్మికులకు కష్ట సాధ్యంగా మారిందని ఆరోపించారు. అధికారులు, పాలకులు కలసి ఇసుకను అందుబాటులో తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో రషీద్, అబ్దుల్ ఖాదర్, సామేలు, యోహాను, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## నా భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని హత్య చేశా

### పోలీస్‌స్టేషన్లో లొంగిపోయిన నిందితుడు సలగల విజయబాబు

### హారిస్ పేటలో కోటేశ్వరరావు హత్య కేసులో వ్యక్తి అరెస్టు

### వివరాలు వెల్లడించిన టూటౌన్ సిఐ నాగభూషణం




చీరాల, మేజర్‌న్యూస్: హారిస్ పేటలో ఇటీవల జరిగిన అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి కేసు మిస్టరీ ఎట్టకేలకు గురువారం వీడింది. తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడని అంతేకాకుండా ఇతరులతో అక్రమ సంబంధానికి సహకరిస్తున్నాడని పథకం ప్రకారమే హత్య చేశానని అదే ప్రాంతానికి చెందిన నిందితుడు గురువారం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో లొంగిపోయాడు. ఈ విషయంపై రెండో పట్టణ సీఐ నాగభూషణం తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని హారిస్ పెట్టడం నివాసముంటున్న పేర్లీ కోటేశ్వరరావు (35) అలియాస్ బుల్లాబ్బాయి ఈ నెల 3వ తారీఖున హారీస్ పేటలోని చిలచెట్లలో అనుమానాస్పద స్థితిలో మృతిచెందటంతో ఆ ప్రాంత వాసులు భయభ్రాంతులకు గురైన విషయం అందరికీ తెలిసిందే. అయితే మృతుడి భార్య పేర్లీ ప్రియాంక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోటేశ్వరరావు ది అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన రెండవ పట్టణ పోలీసులు కేసు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ నేపథ్యంలో అయితే అదే ప్రాంతంలో నివాసం ఉంటు ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్న సలగల విజయబాబు వీఆర్వో సమక్షంలో కోటేశ్వరరావును తానే హత్య చేశానని పోలీసుల ఎదుట లింగిపోయాడు. అయితే తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడని అదేవిధంగా ఇతరులకు అక్రమ సంబంధం విషయంలో సహకరిస్తున్నాడని తెలిసి ఉద్దేశపూర్వకంగానే ఈనెల 3వ తారీకు రాత్రి వేళలో కోటేశ్వరరావును హత్య చేసినట్లు పోలీసుల ఎదుట నిందితుడు సలగల విజయబాబు తెలిపాడు. దీంతో నిందితుడు పై క్రైమ్ నెంబర్ 185/2025 యు/ఎస్ 103(1)బి ఎన్ ఎస్ సెక్షన్ కింద విజయబాబును అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ నాగభూషణం తెలిపారు. ఆయన వెంట ఎస్సై వెంకటేశ్వర్లు సిబ్బంది ఉన్నారు.

## బాలికపై లైంగిక దాడి, ఫోక్సో కేసు నమోదు

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని వజ్జి రెడ్డిపాలెం గ్రామంలోలో 8 సంవత్సరాల బాలికలపై ఒకే వ్యక్తి లైంగిక దాడి చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కొత్తపట్నం పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వజ్రెడ్డిపాలెం గ్రామానికి చెందిన దొడ్ల వీరారెడ్డి తండ్రి రామచంద్రారెడ్డి అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న ఇద్దరు బాలికలపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. వారిని బెదిరించి వంచించి ఇంట్లో చెబితే చంపుతానని బెదిరించడంతో విషయాన్ని తల్లిదండ్రులకి చెప్పుకోలేక పోయారు. ఏడవ తేదీ ఆదివారం మధ్యాహ్నం వరుసకు పెదనాన్న అయిన వీరారెడ్డి ఇంటికి ఎదురుగా ఆడుకుంటున్న ఇద్దరు బాలికలను ఇంటికి పిలిపించుకొని ఒకరి తరువాత ఒకరిని వేరువేరుగా బలాత్కారం చేసినట్లు సమాచారం. తీవ్ర రక్తస్రావం కావడంతో పాఠశాలలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు చెప్పడంతో అసలు విషయం బయటకు పొక్కింది. దీంతో తల్లిదండ్రులు కొత్తపట్నం పోలీస్ స్టేషన్ ఆశ్రయించి తమ బిడ్డలకు జరిగిన అన్యాయాన్ని వివరించి ఫిర్యాదు చేయడంతో కొత్తపట్నం ఎస్ఐ వేముల సుధాకర్ ఫోక్సో కేసు కింద నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఇద్దరు మైనర్ బాలికలను వైద్య పరీక్షలు నిమిత్తం ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు పంపుతున్నట్లు తెలిపారు. నమోదు చేసినట్లు ఎస్సై వేముల సుధాకర్ తెలియజేశారు. నిందితుడు వీరారెడ్డి గతంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్గా కూడా పనిచేసినట్లు తెలిసింది.

## మతిస్థిమితం లేని వ్యక్తి ఆత్మహత్య



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : మతిస్థిమితం లేని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన అల్లూరు గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు అల్లూరు గ్రామం ఊరు బయట చెరువు వద్ద పొట్లూరి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇతను గతంలో అనారోగ్యంలో ఉన్నారని అప్పుడప్పుడు రెండు మూడు సార్లు ఆత్మహత్యకు కూడా పాల్పడ్డాడని గ్రామస్తులు తెలిపారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించి అనుమానాస్పద కేసు నమోదు చేసినట్లు కొత్తపట్నం ఎస్ఐ వేముల సుధాకర్ తెలిపారు.

## 28న ఒంగోలులో గిరిజన ప్రజా చైతన్యయాత్ర

### గిరిజన ప్రజా చైతన్య యాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : గిరిజన ప్రజా చైతన్య యాత్ర ఈనెల సెప్టెంబర్ 28వ తేదీన ఆదివారం ఒంగోలు జిల్లాలో అన్ని గిరిజన సంఘాల నాయకులతో కలిసి జిపిఎస్ జిపిఎస్ సంగం ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు వడిత్యా శంకర్ నాయక్ తెలిపారు. గురువారం ఒంగోలు జిల్లాలోని స్థానిక ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో గిరిజన సంఘాల నేతలతో చైతన్య యాత్ర వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రతి ఒక్క గిరిజన సంఘ నాయకులు మేధావులు, గిరిజన ఉద్యోగులు కర్షకులు ఉద్యమకారులు పాల్గొని చైతన్య యాత్ర కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గిరిజనులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య ప్రకాశం జిల్లా అధ్యక్షులు రామావత్ సైదా నాయక్, గిరిజన ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పేరం సత్యం, రామావత్ హనుమ నాయక్, గిరిజన ప్రజా సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు ఆంగోత్ కోటి నాయక్, కన్వీనర్ జై హరి నాయక్, ఆర్. బలిసి నాయక్, రాజు నాయక్, ఏ. శ్రీను నాయక్, బి. హనుమ నాయక్, ఆర్. దసురు నాయక్, ఆర్. ముని నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యలను పరిష్కరించాలి

### యుటిఎఫ్ రణభేరి పోస్టర్ ఆవిష్కరణ



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు అవుతున్నా ఉపాధ్యాయ ,ఉద్యోగులకు సంబందించి ఆర్థిక పరమైన విషయాలపై ప్రభుత్వం ఉపాధ్యాయుల ,ఉద్యోగులకు అండగా లేక పోవడం ఉపాధ్యాయ వర్గాల్లో ఆందోళనలకు ప్రభుత్వం అవకాశం కల్పించింది నాలుగ డిఎల బకాయి లున్నా కనీసం ఒక్క డిఎ కూడా ప్రకటించక పోవడం, పిఆర్‌సి గడువు పూర్తి అయినా పిఆర్‌సి చైర్మన్‌ను నియమించక పోవడం, కనీసం ఐర్ ప్రకటించకపోవడం గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో వున్న ఎల్ఈఎల్ఎస్ ఇవ్వకపోవడం పి.ఆర్.సి అరియర్లు, డి.ఎ అరియర్లు ఇవ్వక పోవడం ఉపాధ్యాయ వర్గాలను తీవ్రంగా కలచి వేస్తుంది పాఠశాలల్లో బోధనేతర పనులను కల్పిస్తూ అధిక భారాలను మోపుతూ ఉపాధ్యాయులను ఒత్తిడికి గురిచేయడం టార్గెట్లు పెట్టి వెంటనే సమాచారం ఇవ్వమనడం ఉపాధ్యాయ వర్గాలకు ప్రభుత్వం ఇబ్బంది కలుగ చేస్తుంది పై అంశాలపై ప్రభుత్వం దృష్టికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి చేరవేసి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో యుటిఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా రణభేరి జాతాను ఈనెల 15 నుంచి 19 వరకు నిర్వహిస్తుంది. ఈ జాతా ఉపాధ్యాయులను చైతన్య పరుస్తూ కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వం ఆలోచన మారినట్లయితే సెప్టెంబర్ 25న విజయవాడలో బహిరంగ సభను నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారని తెలియచేశారు. దర్శి డివిజన్ పరిధిలో వున్న ఉపాధ్యాయులను చైతన్యం చేయుటకు రణభేరి పోస్టర్‌ను ఆవిష్కరించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు మీనిగ శ్రీను, టీ.రాజశేఖర్, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ విజయ్‌కుమార్, అధ్యక్షులు కె.శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి పి.ఖాసిం, సహాధ్యక్షులు ఎ.రామారావు, ఎల్.ఆర్ స్రవంతి, మహిళా కార్యదర్శులు ఎం.వి.నరసమ్మ, పద్మశ్రీ, కోశాధికారి కె.రామారావు, సీనియర్ నాయకులు వి.రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు గౌరవ అధ్యక్షులు ఎం.యలమందారెడ్డి, బి.రామాంజనేయులు, డి.కృష్ణారెడ్డి ఎస్.ఏడుకొండలు పాల్గొన్నారు.

## ఫోక్సో కేసు విచారణ నుంచి ఎస్‌కొండ ఎస్ఐను తప్పించాలి: నీలం




ఒంగోలు, మేజర్‌న్యూస్: క్రైమ్ నెంబర్ 174/25 ఫోక్సో కేసులో విద్యార్థినులను లైంగికంగా వేధించిన కీచక గురువు పిల్లి హజరత్తయ్య కొమ్ము కాస్తున్న ఎస్సైను విచారణ నుంచి తప్పించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. గురువారం ఒంగోలులోని తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సై మహేంద్ర కీచక గురువు హజరత్తయ్య తాలూకా లాయర్ లాగా పనిచేస్తున్నాడన్నారు. తమతో బలవంతంగా హజరత్తయ్యకు వ్యతిరేకంగా స్టేట్మెంట్ రాయించారని బాధితులు చెప్తున్నారని, మీ మీదే కేసు పెట్టాలని డిప్యూటీ ఈఓ చంద్రమౌళీశ్వర్‌ను ఎస్సై బెదిరించడాన్ని నాగేంద్ర తప్పు పట్టారు. జూలై 11న హజరత్తయ్యను కొట్టిన బాధితులు పోలీస్ స్టేషన్లో ఫోక్సో కేసు పెట్టకుండా రాజీ చేసిన టీచర్లు కూడా ఈ కేసులో నిందితులే అన్నారు. ఫోక్సో యాక్ట్ ప్రకారం విద్యార్థిని లైంగిక వేధింపులకు గురైన విషయాన్ని దాచి పెట్టడం, రాజీ పడటం నేరమన్నారు. ఈ కేసులో ఇప్పటికి హజరత్తయ్య ఒక్కడే నిందితుడని, హజరత్తయ్యకు అనుకూలంగా లైంగిక వేదింపుల ఘటనను మాఫీ చేసేందుకు ప్రయత్నించిన ప్రతి ఒక్కరినీ కేసులో నిందితులుగా చేరుస్తామని నాగేంద్ర హెచ్చరించారు. జూలై 6 నుండి ఈరోజు వరకు ఫోక్సో కేసులో రోజువారి ప్రగతిని పరిశీలిస్తే, ఎస్సై, మరికొందరు ప్రభుత్వ ప్రైవేటు వ్యక్తులు హజరత్తయ్యకు సహకరించినట్లు స్పష్టంగా కనిపిస్తున్నదన్నారు. హైకోర్టులో తన సంస్థ ద్వారా బాధిత విద్యార్థినులకు అండగా న్యాయపోరాటం చేస్తామన్నారు. ఈ సమావేశంలో మాల మహానాడు అధ్యక్షుడు దారా అంజయ్య, కాకుమాను రవి, పత్రా బంగారం తదితరులు పాల్గొన్నారు.

## దయ్యాల పెద్దక్కని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అన్నా

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్:ఒంగోలు టౌన్ చైతన్య కార్డియాక్ సెంటర్ నందు రామ చంద్రపురం గ్రామసర్పంచ్ దయ్యాల నాద గురుబ్రహ్మం మాతృమూర్తి పెద్దక్క హాస్పిటల్ చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు పెద్దక్క ని పరామర్శించి డాక్టర్‌లను మెరుగైన వైద్యం అందించాలని కోరడం జరిగింది.







# 'సూర్య' కథనానికి స్పందన

## సింగుపల్లి రహదారి సమస్యపై స్పందించిన అధికారులు

పుల్లచెరువు, మేజర్‌న్యూస్: సూర్య పత్రికలో ఈ నెల 5న 'సింగుపల్లి రహదారి బురదమయం' శీర్షిక తో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందిం చారు. గ్రామంలో రహదారి దయనీయ స్థితిని గుర్తించిన మండల అధికారులు తక్షణ చర్యలు ప్రారంభించారు. వర్షాల కారణంగా గ్రామంలో మురుగు నీరు పోవడానికి సైడు కాలువలు లేక రహదారిపై నీరు నిలబడి గుంతలతో నిండిపోవడం, బురద మయమవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని గుర్తించిన అధికారులు, తాత్కా లిక పూడిక పనులు వెంటనే చేపట్టరు. గ్రామస్తులు శాశ్వత పరిష్కారం చేయమని అధికారులను కోరగా అధికారులు రహదారి మరమ్మతులు వర్షాకాలం ముగిసిన తర్వాత చేపడతామని వివరించారు. గ్రామ ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు, వృద్ధులు ప్రతి రోజూ రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని గమనించిన అధికారులు, త్వరితగతిన సమస్య పరిష్కారానికి ముందడుగు వేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు కూడా స్పందిస్తూ, 'ప్రజల సమస్య లపై వచ్చిన వార్తలకు తక్షణ చర్యలు తీసుకోవడం మా బాధ్యత సింగుపల్లి రహదారి పనులు పూర్తి అయ్యేలా నిధులు సమకూర్చి త్వర లో శాశ్వత పరి ష్కారానికి పనులు పూర్తి చేస్తాం' అని తెలిపారు. గ్రామస్తులు తెలిపారు. సమస్యను గుర్తించి సూర్య పత్రికలో ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యే రీతిగా చేసినందుకు సూర్య పత్రిక యాజమాన్యా నికి సింగపల్లి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని నిరసన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరసనవారం కార్యక్రమం మొదటిరోజు గురువారం మండలంలో పలువురు ఏపీటీఎఫ్ ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపినట్లు ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు తోట శ్రీనివాసులు, ప్రధానకార్యదర్శి జె.యస్.ఆనంద్ బాబు, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పెండింగులో ఉన్న 4డీఏలను విడుదల చేయాలని సిపియస్ విధానాన్ని రద్దుచేసి ఓపియస్ విధానాన్ని పునరుద్ధరించాలని మెమో 57ను అమలుచేసి 30శాతం ఐఆర్ ప్రకటించి పెండింగులో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలన్నీ పరిష్కరించాలని డిమాండ్ల సాధనకోసం ఉపాధ్యాయులు భారీగా పాల్గొని నిరసనవారం విజయవంతం చేయాలని అన్నారు.



## ఆడపిల్లను 'ఎదగనిద్దాం, చదవనిద్దాం' - సిడిపిఓ ఝాన్సీ

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం ఐసిడిఎస్ మీటింగ్ హాల్ నందు గురువారం మిషన్ శక్తి సంకల్పం కార్యక్రమంలో భాగంగా మహిళలకు అవగాహన కల్పించినట్లు సిడిపిఓ తిరుమల శెట్టి ఝాన్సీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిషోర్ బాలికలలో రక్తహీనత గురించి సమతుల ఆహారం, లింగ వివక్షత, అసమానతలు సమాజంలో మహిళలు, ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పిసిపి ఎన్‌డిటి చట్టం ఉద్దేశము వివరిస్తూ, ఆడపిల్లను ఎదగనిద్దాం-ఆడపిల్లను చదవనిద్దా, అనే నినాదంతో బాల్య వివాహం చట్టరీత్యా నేరమని బాల్య వివాహం చేస్తే ఎదుర్కొనే సమస్యలు మొదలైన అంశాల గురించి కార్యక్రమానికి విచ్చేసిన మహిళలకు అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. మహిళలలతో కిషోర బాలికల అభివృద్ధికి సహకరిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ నుండి మార్తమ్మ, సెక్టార్ సూపర్వైజర్స్ పుష్ప, కుముద్వతి, శేషమ్మ, తబిత, ప్రసన్న కుమారి, శ్యామల, ఏవి శేషమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ అమరవీరులకు ఘన నివాళి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక ఫారెస్ట్ కార్యాలయంలో జాతీయ అటవీ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని అటవీశాఖ అధికారులు నిర్వహించారు. విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన ఫారెస్ట్ అమరవీరులకు ఘన నివాళి అర్పించారు. గురువారం రాష్ట్ర అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఫారెస్ట్ దోర్నాలరేంజ్ ఆఫీసర్ హరి, కొర్రపోల్ ఫారెస్ట్ రేంజర్ ఖాజా రహంతుల్లా ఆధ్వర్యంలో అటవీక్షేత్రాధికారి కార్యాలయంలో ఫారెస్ట్ అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయి అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అటవీ అధికారులకు ఘనంగా నివాళులు అర్పించి వారి సేవలను కొనియాడడం జరిగింది. ఈ సందర్భంగా రేంజ్ అధికారి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో అటవీ అమరవీరుల స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు. అధికారులు వన్యప్రాణుల వేట, ఎర్ర చందనము అక్రమ రవాణ, అటవీ భూముల ఆక్రమన వంటి సున్నిత అంశాల విషయంలో తగు రక్షణ చర్యలు తీసుకొంటూ సమన్వయంతో వ్యవహరించి అటవీ రక్షణలో పాటు పడాలని సిబ్బందికి తెలియజేశారు. అటవీ సిబ్బంది ఐక్యమత్యంగా ఉండి ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని తెలియ జేశారు. కార్యక్రమంలో అటవీ సిబ్బంది పాల్గొన్నారు.



## పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష

బల్లికురవ, మేజర్‌న్యూస్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో గురువారం బల్లికురవలోని మండల విద్యా వనరుల కేంద్రం నందు ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులందరితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నిర్వహణలో భాగంగా నేడు 12వ తేదీన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముక్తేశ్వరం నందు అండర్ 14, 17, ఖోఖో అథ్లెటిక్స్ జరుగుతుందని, 15వ తేదీన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొప్పెరపాడు నందు అండర్ 14, 17, వాలీబాల్, కబడ్డీ జరుగుతుందని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు తెలిపారు. ఈ సమావేశానికి ఎంఇఓ1, ఎంఇఓ 2, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# నల్లబ్యాడ్జిలతో ఉపాధ్యాయుల నిరసన



కనిగిరి, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపిటిఎఫ్) రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 'నిరసన వారం' కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులందరూ నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారని ఏపిటిఎఫ్ కనిగిరి మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.రామ్మోహన్, ఏ.హజరత్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ పి.రాజ్ కుమార్ తెలియజేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 4 డీఎలను తక్షణమే విడుదల చేయాలనీ, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, మెమో 57ను తక్షణం అమలు చేయాలని, 30శాతం ఐఆర్ ప్రకటించాలని, ఉపాధ్యాయులకు రావలసిన అరియర్స్ చెల్లించాలని, యాప్‌లు, అసెస్మెంట్ బుక్ లెట్ విధానాన్ని రద్దు చేసి ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌ల సాధన కోసం వారం రోజుల పాటు జరిగే నిరసన కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.



## బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

బాపట్ల, మేజర్‌న్యూస్: మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాపట్ల ఎవివి హైస్కూల్ నందు పోక్సో యాక్ట్, బాల్య వివాహాలు నిర్మూలన తదితర అంశాలపై అవగాహన కార్యక్రమము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి జి.కృష్ణ, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ పోక్సో యాక్ట్, బాల్య వివాహాలు వల్ల కలిగే నష్టాలు, సేఫ్ టచ్, అన్ సేఫ్ టచ్,1098 పిల్లల అత్యవసర టోల్-ఫ్రీ నంబర్‌పై పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ వై.సత్యవతి, అవుట్ రిచ్ వర్కర్ అబ్దుల్ కరీమ్, స్కూల్ సిబ్బంది పి.నాగేశ్వరరావు, వి.లక్ష్మి నిర్మల, ఎం.దుర్గ, ఎల్.కోటేశ్వరమ్మ, ఉమా మహేశ్వర రావు, స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.



## బాలికలను రక్షిద్దాం బాలలను చదివిద్దాం

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ప్రభుత్వం బాలికా సంరక్షణ కోసం అనేక చర్యలు తీసుకుంటున్నదని అంగన్వాడి సూపర్వైజర్ అమృతవాణి తెలిపారు.గురువారం జంపని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల సంరక్షణ పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలలను చదివిద్దాం బాలలను రక్షిద్దాం అనే కార్యక్రమం పై అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు.బాలికలు చదువుకోవడం ద్వారా బాల్య వివాహాలకు దూరంగా ఉంచిన వారమవుతామన్నారు. బాలల సంరక్షణ పై బాలలు వారి తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలన్నారు,ఈ సందర్భంగా బాల్యవివాహాల నియంత్రణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయం, పోలీస్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంజినీరింగ్ కాలేజీలో ఆటోస్టాండ్ ఏర్పాటు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) ఆధ్వర్యం లో బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్ ఆటో వర్కర్స్ యూనియన్ ఆటో స్టాండ్‌ను గురువారం నాడు ఏర్పాటు చేయడం జరిగింది. నూతనంగా ఏర్పాటు చేసిన ఆటో స్టాండును బాపట్ల జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎం.బుచ్చిరాజు సిఐటియు జెండా ఆవిష్క రించి ప్రారంభించారు. అనంతరం ఈ కార్యక్ర మంలో బాపట్ల సిఐటియు పట్టణ నాయకులు కె.శరత్ మాట్లాడుతూ ఆర్టీసి బస్సు సౌకర్యంలేని మారుమూల గ్రామాలకు ఆటోలు నడుపుతూ ప్రజలకు రవాణా సౌకర్యాలు కల్పిస్తూ ఆటో కార్మికులు ఉపాధి పొందడం అభినందనీ యమ న్నారు. కార్యక్రమంలో బాపట్ల ఇంజనీరింగ్ ఆటో యూనియన్ నూతన కమిటీ అధ్యక్షుడు కె. మరియదాసు నాయకులు డి.శ్రీనివాసరావు, పి.వీరారెడ్డి, కె.ఎలీషా బాబు, బాపట్ల ఆటో స్టాండ్స్ నాయకులు కర్రీ శీను, షేక్ వలి పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే మాజీ సైనిక సంఘం ధ్యేయం

బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాజీ సైనికులు, మాజీ సైనికుల కుటుంబ సభ్యులు, వీరనారీమణులు, వీర మాతలు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలను తీర్చుటకై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటి నిరంతరం ప్రయత్నిస్తుంది అని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియజేశారు. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాలోని అసోసియేషన్‌లు ఎదుర్కొంటున్న పెన్షన్, స్పర్శ్, హెల్త్ కార్డులు, పిల్లల ఎడ్యుకేషన్ అలౌన్స్, నేమ్ చేంజ్, బర్త్/డెత్ సర్టిఫికెట్స్ మొదలగు అన్ని సమస్యలు తీర్చుటకు రాష్ట్ర కమిటి తరుపున మంచి అనుభవశాలి అయినటువంటి టెక్నికల్ ఇంచార్జి అడపా శంకర్ తయారుగా ఉన్నారని, ఎవరెవరికి అవసరం ఉందో తెలియ జేస్తే, అన్ని జిల్లాలకు కలిపి త్వరలో రూట్ మ్యాప్ తయారు చేస్తామని తెలియజేశారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## సర్దార్ జ్యువెలరీ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : బీచ్ రోడ్‌లో సర్దార్ జువెలరీ వర్క్‌షాప్‌ను ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ప్రారంభోత్సవం చేశారు. గురువారం దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ఒంగోలుకు ధీటుగా పెట్టటం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, కొత్తపట్నం పేద ప్రజలు ఎక్కువగా ఉండే మండలమని అభివృద్ధి శ్రీకారం చుట్టినట్లు ఉందని తెలియజేశారు. ఓడా చైర్మన్ షేక్ రియాజ్ మాట్లాడుతూ ఇలాంటి షాపులు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని, నమ్మకంతో ప్రజలకు సేవ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు హాసన్, ఆబిద్ మౌలానా, శ్రీపురం వెంకట్రావు, మదన్, మండల టిడిపి అధ్యక్షులు ద్వారపాకల శ్రీను, సింగరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.




ప్రజాపద్దుల కమిటీ స్టడీ పర్యటనలో భాగంగా గురువారం కలకత్తాలోని హెూటల్ తాజ్ బెంగాల్‌లో కమిటీ చైర్మన్ కేసీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంకి సంబంధించి కేంద్ర ప్రాయోజిత సంక్షేమ పథకాల అమలుపై, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రతినిధులు, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న కమిటీ మెంబెర్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి



## ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు యం.సుధాకర్ అధ్యక్షతన పాఠశాలలో తర్లుపాడు మండలంలో మండలస్థాయిలో ఉత్తమ అవార్డుగ్రహీతలకు అభినందనసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డిప్యూటీ డిఈఓ శ్రీనివాసరావు, మార్కాపురం యంఈఓ సుబ్రహ్మణ్యం విచ్చేశారు. ఉత్తమ అవార్డు గ్రహీతలు కె.బ్రహ్మానందం తర్లుపాడు జడ్పిహెచ్ ఎస్.పఠాన్ రెహ్మాన్ ఖాన్, జడ్పిహెచ్ ఎస్తుమ్మలచెరువు, చేగిరెడ్డి రామిరెడ్డి, ఎల్‌హెచ్‌ఎస్ తర్లుపాడు, పెరుమాళ్ళ కోటిమోహన్, జడ్పిహెచ్‌ఎస్ చెన్నారెడ్డి పల్లి, వి.లక్ష్మీ కుమారి, జడ్పిహెచ్‌ఎస్ కేజీ పాడు, జి.రవికుమార్, జడ్పిహెచ్‌ఎస్ తాడివారిపల్లి, కె.నరసింహులు, జడ్పి హెచ్‌ఎస్.నాగేళ్ళముడుపు, పి.సంధిప్తి, కెజిబివి కెజిపాడు, కెమురళిమోహన్ జడ్పిహెచ్‌ఎస్.మీర్జపేట, జి.రాజగోపాల్, జడ్పిహెచ్‌ఎస్.పోతలపాడు పాఠశాల ఉత్తమఅవార్డు గ్రహితలు అయిన ఉపాధ్యాయులకు అవార్డుతో మెమోంటోతో శాలువాతో పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం గురువు గొప్పతనాన్ని విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేందుకు నిస్వార్థంగా అందిస్తున్న జ్ఞానబోధన గురించి తెలియజేసారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా నిలవాలి: మంత్రి గొట్టిపాటి

### గొట్టిపాటికి కృతజ్ఞతలు తెలిపిన మండల టిడిపి నాయకులు



పంగులూరు, మేజర్‌న్యూస్: పార్టీకి ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా పంగులూరు తెలుగుదేశం పార్టీ కార్యవర్గాన్ని పార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం విధితమే. గురువారం మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను మండల పార్టీ అధ్యక్షుడు రావూరి రమేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి అత్తింటి రవి, కోశాధికారి రాగినబోయిన హరికృష్ణ, మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని, పార్టీ వారికి అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. రాష్ట్రం కోసం అహర్నిశలు కష్టపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందరూ అండగా ఉండాలని, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి పార్టీ నాయకులు కార్యకర్తలు తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కుక్క పల్లి ఏడుకొండలు, గుర్రం శేఖర్, జి ఆదిరెడ్డి, శ్రీను, పూనాటి సింగర్, పార్టీ ఉపాధ్యక్షులు ఇరిగల అచ్చిరెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శులు: సురేష్ బాచిన, సుజాత రావిపాటి, తన్నీరు శ్రీనివాసరావులు, కార్యదర్శులు తోకచిచ్చు అచ్చిరాజు, సుజాత కొత్తపల్లి, వాలేరు మేరమ్మ, ఎంపికైన నేతలు మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

### ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా కార్పొరేట్ వైద్యసేవలు - ప్రభుత్వ వైద్యశాలను పరిశీలించిన గొట్టిపాటి లక్ష్మి





దర్శి, మేజర్‌న్యూస్: ప్రజా ఆరోగ్యానికి పూటల ప్రభుత్వం పెద్దపేట వేసిందని నియోజకవర్గంలో మూడు కోట్లతో ఆరోగ్యశ్రీ సీఎంఆర్‌ఎఫ్ వైద్య సేవలు అందించడం జరిగిందని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తతతో ఉండి ప్రభుత్వ వైద్య సేవలు వినియోగించుకోవాలని కోరారు. దర్శి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో జ్వరాలు అధికంగా ఉన్న సీజన్లలో రోగులకు అందుతున్న సేవలపై గురువారం ఉదయం ఆసుపత్రికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఇన్ పేషెంట్లు, ఔట్ పేషెంట్ల వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్, డాక్టర్లు వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారా లేదా అని ఆరా తీశారు. ఆస్పత్రిలో వైద్యసేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ అకాల వర్షాలు పడుతున్న ఈ సీజన్లో జ్వరాలు అధికంగా ఉన్నాయని తెలిపారు. జ్వరాలను నిర్లక్ష్యం చేయకుండా దర్శి లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వైద్యసేవలు వినియోగించుకోవాలని కోరారు. దర్శి ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా తన కృషి జరుగుతుందని వివరించారు. త్వరలో సంబంధిత వైద్య ఆరోగ్యశాఖమాత్యులు సత్యకుమార్‌ను కూడా కలిసి ఆసుపత్రిలో మరికొన్ని అవసరమైన వసతుల మెరుగుదలకు కృషి చేయడం జరుగుతుందని వివరించారు. దర్శి నియోజకవర్గంలోనే అత్యధికంగా ఆరోగ్యశ్రీ సీఎంఆర్‌ఎఫ్ కింద దాదాపు మూడు కోట్ల రూపాయలు పేద ప్రజలకు వైద్య సేవలకు అందించడం జరిగిందన్నారు. దీనిని బట్టి రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యం పట్ల మన కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఏపాటితో అర్థం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, సిఐ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ ఫలితాలలో శ్రీహర్షిణి విద్యార్థుల ప్రభంజనం

ఒంగోలు, మేజర్‌న్యూస్: మే నెలలో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పరిధిలో జరిగిన డిగ్రీ రెండవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలు విడుదలయ్యాయి ఈ ఫలితాలలో శ్రీహర్షిణి డిగ్రీ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ పరిధిలోఉత్తమ ఫలితాలు సాధించారు. బిఎస్సీ మ్యాథ్స్ విభాగంలో మూలే. మందిరా రెడ్డి 9.13/10తో కళాశాల ప్రథమ స్థానాన్ని, కావలి స్నేహిత 8.13/10 తో ద్వితీయ స్థానాన్ని, ధర్నాసి అఖిల 8.07/10 తో మూడవ స్థానాన్ని సాధించారు. బిసిఎ విభాగంలో సమీనా 9.07/10 తో మొదటి స్థానాన్ని, లక్ష్మి 8.99/10 తో ద్వితీయ స్థానాన్ని, శ్రీలక్ష్మి 8.84/10 తో తృతీయ స్థానాన్ని సాధించారు. బికాం విభాగంలో దేవరంపాటి దివ్య 8.99/10తో ప్రథమ స్థానాన్ని, దాసరి వైష్ణవి 8.71/10తో ద్వితీయ స్థానాన్ని, తూము కృష్ణ కాంతి 8.64/10 తృతీయ స్థానాన్ని సాధించారు. బిఎస్సీ కంప్యూటర్స్ విభాగంలో శ్రీమంతుల లక్ష్మీ హర్షిత 8.98/10తో ప్రథమస్థానాన్ని, పవన్ కుమార్ 8.96/10 ద్వితీయ స్థానాన్ని, డి ఉదయ్ కౌశిక్, 8.83/10తో తృతీయస్థానాన్ని సాధించారు. బిఎస్సీ జువాలజీ విభాగంలో పులిచెర్ల శ్రీలక్ష్మి 8.81/10తో ప్రథమ స్థానాన్ని ,వేల్పుల విశాలాక్షి 8.77/10తో ద్వితీయ, స్థానాన్ని షేక్ తాసీన్ ఫాతిమా 8.64/10 తృతీయ స్థానాన్ని సాధించారు. బిఎస్సీ కెమిస్ట్రీ విభాగంలో గుడిసెల లేఖన 8.73/10, నిత్య 8.20/10తో ద్వితీయ స్థానాన్ని ,ఆంద్రా వెంకట జ్యోతి. 7.96/10తో తృతీయ స్థానాన్ని సాధించారు. బిఎస్సీ బోటనీ విభాగంలో కృప 8.41/10 తో మొదటి స్థానాన్ని, లక్ష్మీ గంగోత్రి 8.17/10తో ద్వితీయ స్థానాన్ని, సింగంశెట్టి నందిని 7.94/10తో తృతీయ స్థానాన్ని సాధించారు. బిఎస్సీ (ఆక్వాకల్చర్)విభాగంలో కోడూరిలావణ్య 8.45/10 తో ప్రథమస్థానాన్ని, నక్క నాగమణి 8.40/10తో ద్వితీయస్థానాన్ని, చరితశ్రీ 8.18/10తో తృతీయ స్థానాన్ని సాధించారు. బిఎ విభాగంలో అభిషేక్ 8.56/10తో మొదటిస్థానాన్ని, చంద్రశేఖర్ 8.47/10తో ద్వితీయ స్థానాన్ని, ఇందు 8.43/10. తృతీయ స్థానాన్ని సాధించారు. బిబిఎ విభాగంలో ఎర్రగుంట్ల స్పందన 7.85/10 తో మొదటిస్థానాన్ని, శ్రీకాంత్ నాగ జాహ్నవి 7.66/10తో ద్వితీయ స్థానాన్ని కొండవీటి వెంకట లక్ష్మి 7.39/10 తో తృతీయ స్థానాన్ని సాధించారు. బిఎస్సీ (ఫిజిక్స్) విభాగంలో ఆర్.సుమ 7.27/10 సాధించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ అత్యధిక జీపీఏ సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం కళాశాల ప్రారంభించిన నాటి నుండి డిగ్రీతోపాటు విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలకు కావలసిన కోచింగ్ ను కూడా ఉచితంగా అందించటం జరుగుతుందని తెలియ జేశారు. ఈ సంవత్సరము నుండి ఇంజనీరింగ్, ఎంసీఏ ఎంబీఏ మహిళా క్యాంపస్‌ను కూడా ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, కళాశాల ప్రిన్సిపాల్ దాది ఆంజనేయులు, క్యాంపస్ ఇన్చార్జులు స్వర్ణ ప్రతాప్, నాదెండ్ల గిరీష్, శంకర్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.



ఎం.మందిరా రెడ్డి, జె.సమీరా, డి.దివ్య, ఎస్ . లక్ష్మీ హర్షిత, పి శ్రీలక్ష్మి, వై.స్పందన

# రైతుల సమస్యలు తీర్చేదెప్పుడు?





నిజాంపట్నం, మేజర్ న్యూస్: మండల కేంద్రం నిజాంపట్నం పంచాయతీ లో గల గుడ్ వాటర్ కాలువల ద్వారా రైతులకు సాగునీరు అందించాల్సిన బాధ్యత ఇరిగేషన్ అధికారులది సాగునీరు పుష్కలంగా అందుతున్నాయి అయితే సాగునీటితో పాటుగా కాలువలపై విరువైపులా రైతులు వెళ్లేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడావల్సిన బాధ్యత అధికారులు మరియు సాగునీటి సంఘం నాయకులపై ఉంది. ఈ క్రమంలో గుడ్ వాటర్ ఛానల్ కాలువ రెండు వైపులా చెట్లు, ముళ్లపొదలు వేపుగా పెరిగి రైతులు వెళ్లేందుకు ఇబ్బందికరంగా ఉందని నాట్లు వేసిన రోజు నుండి ఇప్పటివరకు రైతులు కాలువలపై వెళ్లాలేందుకు భయపడవలసి వస్తుందని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై గతంలో ఇరిగేషన్ ఏఇ విజయ్ దృష్టికి పత్రికా విలేకరులు తీసుకు వెళ్లినప్పటికీ ఫలితం శూన్యం. సాగునీటి సంఘ నాయకులు ఉన్నప్పటికీ అవి పదవి అలంకారానికి మాత్రమే పనికి వచ్చే పదవిని రైతు సమస్యలు తీర్చే పదవులు కానున్నట్లు వారు పట్టించుకోవటం లేదని రైతుల ఆరోపిస్తున్నారు. ఈ విషయం మరల ఇరిగేషన్ డి ఈ ఈ శ్రీనివాసరావు దృష్టికి తీసు కువెళ్లగా త్వరలో రైతుల సమస్యలు తీర్చే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.



## పాఠశాల ఆవరణలో పేడదిబ్బలు తొలగింపు

అద్దంకి, మేజర్‌న్యూస్: పట్టణంలోని గురకాయ పాలెం ఎంపీపీ పాఠశాల ఆవరణలో ఎట్టకేలకు గురువారం పేడదిబ్బలు తొలగించారు. పాఠశాల ఆవరణలో స్థానికులు కొందరు పేడదెబ్బలతోనూ, గేదెల పాకలతోను ఆక్రమించుకున్నారు. పేడ దిబ్బల నిల్వతో దుర్వాసనలు వెదజల్లుతున్నాయంటూ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉన్నతాధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదులు చేశారు. ఎట్టకేలకు స్పందించిన అధికారులు ఆక్రమణలు తొలగించేందుకు గురువారం సిద్ధమయ్యారు.ప్రొక్లైన్, ట్రాక్టర్లు తో పోలీస్, రెవిన్యూ, మున్సిపల్, విద్యాశాఖ అధికారులు దగ్గరుండి పేడదిబ్బలను తొలగించారు.



## గోశాలకు వరిగడ్డి, పశువుల దాణా వితరణ

అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో పసుమర్తి రామారావు వారి మనుమరాలు బారసాల సందర్భంగా, పసుమర్తి రామారావు, చుండూరి మురళీ సుధాకరరావు మిత్రులు, మరియు రోటరీ మిత్రుల సహకారంతో 20,000/- ఇరవై వేల రూపాయలు విలువైన వరిగడ్డి, పశువుల దాణా వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు బాచిన శివధర పూర్ణచంద్రరావు, సెక్రటరీ అళహరి హరిప్రసాద్, ట్రెజరర్ తమ్మన శ్రీనివాసరావు, పూర్వ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు, చిన్ని మురళీకృష్ణ, చప్పిడి వీరయ్య, చుండూరి మురళీ సుధాకరరావు, పసుమర్తి రామారావు తదితరులు పాల్గొన్నారు.



## పత్రాలు లేని వాహనాలపై అపరాధ రుసుము ఎస్ఐ శివయ్య

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు లోని వాహనాలను ఎస్ఐ శివయ్య గురువారం తనిఖీ చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ సరైన పత్రాలు, ఫిట్నెస్,అధిక లోడు లాంటి విషయాలను గుర్తించి అటువంటి వాహనాలపై అపరాధ రుసుములు విధించినట్లు తెలిపారు.అలాగే ట్రాక్టర్లలో ఉన్న ఇసుకపై తప్పనిసరిగా పరద వెయ్యాలన్నారు.లైసెన్సులు లేకుండా వాహనాలు నడపరాదన్నారు. వీటన్నిటిలో ఏది పాటించక పోయినా అట్టి వాహనాలపై జరిమానాలు విధిస్తాం లేక సీజ్ చేస్తామని ఎస్ఐ శివయ్య వాహనదారులను హెచ్చరించారు.

## ఫోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ రజని ఆధ్వర్యంలో కొల్లూరు బాలుర హైస్కూల్ ఆవరణలో మిషన్ శక్తి సంకల్ప,భేటీ బచావో- బేటి పడావో కార్యక్రమాలలో భాగంగా ఫోక్సో చట్టం,బాల్య వివాహాల నిర్మూలనపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సులు జరిగాయి.ఈ సమావేశంలో సూపర్వైజర్ రజని మాట్లాడుతూ బాలికల భద్రత కోసం ప్రభుత్వం ఫోక్సో చట్టంను అమలులోకి తెచ్చిందన్నారు.ఫోక్స్ చట్టం ద్వారా నిందితులపై ఎఫ్ఐఆర్ నమోదు,చట్టపరమైన చర్యలు ప్రారంభించడం, అనుసరించుకోవడం మరియు త్వరితగతిగా పరిష్కార చర్యలు ఉంటాయన్నారు.ఫోక్సోచట్టం ద్వారా బాధితులకు వైద్యం,చట్టపరమైన ఆశ్రయం మరియు కౌన్సిలింగ్ సేవలకు మార్గదర్శనం ఉంటుందన్నారు.ఆపదలో ఉన్నవారు 112,181, 1930,1098 ఫోన్ నెంబర్లకు తక్షణ సహాయం కోసం ఫోన్లు చేయాలన్నారు. కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి కల్పన,అంగన్వాడీ కార్యకర్తలు అపర్ణ,మాధవి, అరుణ,సత్యవతి, నీరజ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. దోనేపూడి సెక్టార్ పరిధిలో బాల్య వివాహాల నిర్మూలనలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని దోనేపూడి సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ ఫజరున్నిసా అన్నారు. గురువారం దోనేపూడి జిల్లా పరిషత్ హై స్కూల్లో బాల్య వివాహాలు, ఫోక్సో చట్టంపై విద్యార్థులకు సూపర్వైజర్ ఫజరున్నిసా పలు సూచనలు అందించారు. బాలికలకు నెలసరి పరిశుభ్రత మరియు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు.బాలికలకు ఫోక్సో చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ఫోక్సో చట్టం ద్వారా నిందితులకు త్వరితగతిన శిక్షలు పడే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి స్వాతి,అంగన్వాడి కార్యకర్తలు సౌభాగ్యలక్ష్మి, బసవపూర్ణ, బాలికలు పాల్గొన్నారు.



## చట్టరీత్యా బాల్య వివాహాలు నేరం

అమృతలూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని అమృతలూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ నాంచారమ్మన్నారు. గురువారం కూచిపూడి హై స్కూల్ ఆవరణలో మిషన్ శక్తి సంకల్ప బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ నాంచారమ్మ ఆధ్వర్యంలో ఫోక్సో చట్టం బాల్య వివాహాలపై అవగాహన సదస్సు జరిగింది .సమావేశంలో నాంచారమ్మ మాట్లాడుతూ పిల్లల రక్షణ కోసమే ప్రభుత్వం ప్రత్యేకంగా చట్టం రూపొందించింది అన్నారు. సత్వర న్యాయం కోసమే చట్టం ఉపయోగపడుతుందన్నారు.నేరాల నిరూపణ సత్వర న్యాయం కోసం సత్వర న్యాయం కోసం చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.బాల్య వివాహాలు నిర్మూలనకు సమాజంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.18 సంవత్సరాలలోపు బాధితులకు వివాహాలు చేయరాదన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు దుర్గ,సజని,భాగ్యలక్ష్మి,విమల, విద్యార్థినులు పాల్గొన్నారు.

## డంప్ యార్డుగా జాతీయ రహదారి



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల కేంద్రం మేజర్ పంచాయతీ చందోలు గ్రామంలో చెత్త నిల్వ అధికారులకు సంకటంగా మారింది. పదివేల మంది జనాభా కలిగిన మేజర్ పంచాయతీలో సరైన చెత్త డంపింగ్ యార్డ్ లేదు. నివాసాల మధ్య గ్రామస్తులు అభ్యంతరాలు తెలపడంతో ఏకంగా చెత్తను జాతీయ రహదారి పక్కకు తరలిస్తున్నారు. వృద్ధాల కోసం వీధి కుక్కలు చెత్తను చిన్నాభిన్నం చేస్తూ వాహనాలకు అడ్డుగా వస్తుండడంతో ఇటీవల రెండు ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి ప్రమాదానికి గురైన సంఘటనలు చోటు చేసుకున్నాయి. పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదాలు జరుగుతున్నాయని దానికి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చెత్త డంపింగ్ స్థల సేకరణ చేపట్టి అక్కడికి మార్చాలని ప్రమాదాలు నివారించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.



## నల్లగుంట్లగూడెం గ్రామంలో 'పొలంబడి'

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని నల్లగుంట్ల గూడెం గ్రామంలో వ్యవసాయ శాఖ వారు జిఏపి పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ పాల్గొని రైతులకు రైతు డైరీలు నిర్వహణ గురించి వివరించడం జరిగింది. అలాగే యూరియా అవుట్ రీచ్ గురించి తెలియజేయడం జరిగింది. భూ సారా పరీక్షలు ఆధారంగా, పంటలకు సఫారసు మేరకు మాత్రమే ఎరువులు వాడాలి. పొలం బడి కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సిహెచ్.మాధురి, రైతులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో యూరియా, ఎరువులు

**- సొసైటీచైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి**



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో రైతులకు అవసరమైన యూరియా, ఎరువులు అందుబాటులో ఉన్నట్లు రైతులు ఆందోళన చెందకుండా అసత్యప్రచారాలు నమ్మవద్దని మండల పీఏసీఎస్ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నియోజకవర్గ పరిధిలో ఆరు మండలాలకు చెందిన రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వపెద్దలు, ఉన్నతాధికారులతో మాట్లాడి అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచేలా చేశారని అదేవిధంగా రైతులు అవసరమైన మేర యూరియాను వాడుకోవాలని అంతేకాకుండా నానో(లిక్విడ్) యూరియాపై రైతులు ప్రత్యేక దృష్టి పెట్టి పంటలకు ఉపయోగించాలని వైసిపి నాయకులు యూరియా కొరత ఉన్నట్లు చేస్తున్న అసత్య ప్రచారం నమ్మవద్దని రైతులకు కావలసినంత యూరియా ఎమ్మెల్యే సహకారంతో అందుబాటులో ఉన్నట్లు వెంకటరెడ్డి తెలిపారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా జనసేన



కర్లపాలెం, మేజర్ న్యూస్.కార్యకర్తల యోగ క్షేమమే లక్ష్యంగా వారి కుటుంబాలకు జనసేన పార్టీ అండగా ఉంటుందని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. కర్లపాలెం మండలం కర్లపాలెం గ్రామంలోని బాలిగ హరీష్ ,యాజలి గ్రామంలోని మరక రాజులు రోడ్డు ప్రమాదంలో మరణించడం వల్ల జనసేన పార్టీలో సభ్యత్వం ఉన్న వీరికి చెరి ఐదు లక్షల బీమా చెక్కులను వారి కుటుంబ సభ్యులకు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గాదె వెంకటేశ్వర్లు ,మాజీ శాసనసభ్యులు జనసేన పార్టీ నాయకులు కిలారి రోశయ్య , బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ఆధ్వర్యంలో క్రియా వాలంటీర్ ఇక్కుర్తి చక్రపాణి గారి చేతుల మీదగా చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల అధ్యక్షులు ,బాపట్ల ఏఎంసీ డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ, జనసేన లీగల్ సెల్ సభ్యురాలు ,ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సభ్యురాలు జిడుగు విజయ మాధురి, యాజలి గ్రామ పార్టీ అధ్యక్షులు తోట శ్రీనివాసరావు,సొసైటీ డైరెక్టర్ కొసన రామయ్య, వీర మహిళలు ఊస మాధవి, అకిశెట్టి నాగమల్లేశ్వరి, మరియు మనలి చైతన్య,ఊస ప్రసాద్, జిడుగు రాజేష్, నవుబోతు తేజ,విన్నకోట సురేష్, కారుమూరి ఆంజనేష్, జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి అభివృద్ధికి సమిష్టి కృషి చేయాలి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో టిడిపి అభివృద్ధికి సమన్వయంగా కష్టపడి పనిచేయాలని మండల టిడిపి నాయకులు అన్నారు. గురువారం మండలంలోని కోవిలంపాడు గ్రామంలో ఇటీవల మండల టిడిపి అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టిన మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, మండల టిడిపి మాజీఅధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, సొసైటీ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు బత్తులవెంకటాద్రి, ఏయంసి డైరెక్టర్ బి.వి.రమణ,సీనియర్ నాయకులు యన్.సి.మాలకొండయ్య, ఏ.రామకృష్ణంరాజు, పలువురు నాయకులకు గ్రామటిడిపి అధ్యక్షుడు అమడసాని బాలకేశవరెడ్డి, ఆర్.కె.వలి,దౌలత్, నాయకుల అధ్వర్యంలో ఘనసన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎమ్మెల్యే



ఉగ్రనరసింహారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి అధికనిధులు మంజూరు చేయించి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని గ్రామాల్లో అభివృద్ధి పనులను వివరించి సమన్వయంతో పనిచేసి టిడిపి అభివృద్ధికి కృషిచేయాలని అన్నారు. ఈసందర్భంగా పలువురిని కోవిలంపాడు పంచాయతీ టిడిపి తరపున ఘనంగా సన్మానించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బూరిరమేష్,డాక్టర్ బి.వెంగయ్య, యన్.సి.మాలకొండయ్య, ఏ.రామకృష్ణం రాజు, చెరుకు పల్లెవెం కటరెడ్డి, బి.వెంక టాద్రి, బి.వి.రమణ, కామనబోయిన వెంకటస్వా మి, కె.వెంకట కొండయ్య, సంగిశెట్టి వెంక టేశ్వర్లు,ఏ. బాలకేశవరెడ్డి, సయ్యద్ దౌలత్ బాషా, ఆర్.కె.వలి, డి.మోహనరెడ్డి, పాల పర్తి నారాయ ణరావు, శేఖర్, పోలారపు గురవయ్య, యస్.ఆర్.అహ్మద్, సిహెచ్ కాశయ్య బ్రదర్స్,కాలువ నరసయ్య,మహబూబ్ బాషా,వెంకటనారాయణ, బి.రవి, ప్రభాకర్, రామయ్య, తిరపతయ్య, నాయుడు, మోషే, ఇమ్మానుయేలు, స్థానిక నాయ కులు కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.



## రాజ్‌పాల్ జన్మదినం సందర్భంగా పాలు పండ్లు పంపిణీ

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరు సమాజం పట్ల ప్రేమ దాతృత్వం కలిగి ఉండాలని రాష్ట్ర వైఎస్ఆర్ పార్టీ జాయింట్ సెక్రెటరీ గోదావరి జిల్లా అనుబంధాల సంఘాల కార్యదర్శి చిత్రాల ఓబెద్ అన్నారు. గురువారం రేపల్లె వైఎస్ ఆర్ సిపి యువజన విభాగం అధ్యక్షుడు అలా రాజ్ పాల్ జన్మదినం సందర్భంగా రాజ్ పాల్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యం లో ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పాలు తెనాలి పట్టణం నందు కొంతమంది నిరాశ్రయులకు బిర్యానీ అందచేశారు. ఈ సందర్భంగా ఓబెద్ మాట్లాడుతూ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పేదలకు ఆహారం అందించడం రోగులకు పండ్లు ఫలహారాలు అందించడం అభినందనీయమన్నారు రాజ్ పాల్ కరోనా సమయంలో ఎంతో సేవ చేశారని రాజ్ పాల్ హెల్పింగ్ హాండ్స్ సంస్థ సేవలను జిల్లా ప్రజలు గుర్తించుకుంటారన్నారు. ప్రతి ఒక్కరూ సమా జం గురించి ఆలోచించి సేవాగుణం కలిగి ఉండాలని కోరారు ఈ కార్యక్ర మంలో రాజ్ పాల్ హెల్పింగ్ హ్యాండ్స్ టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కోటేశ్వరమ్మ కుటుంబ సభ్యులకు పరామర్శ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: పేరలి గ్రామంలో 142వ బూత్ ఇంచార్జ్ జోగి సురేష్ తల్లి జోగి కోటేశ్వరమ్మ అనారోగ్యంతో గురువారం మరణించారు .టీడీపీ పార్టీ మండల అధ్యక్షులు ఏపూరి భూపతి రావు, ప్రధాన కార్యదర్శి షేక్ బాజీ, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు నక్కల వెంకటస్వామి ,చింతాయపాలెం పిఏసిఎస్ చైర్మన్ మద్దిబోయిన బుల్లియ్య, కుమ్మరికుంట దాసు, జోగి మీరయ్య ,టిడిపి జనసేన కూటమి నాయకులు తదితరులు నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



## ప్రారంభమైన మండల స్థాయిలో స్కూల్ గేమ్స్

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: వేమూరు మండల స్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో ఆటల పోటీలను గురువారం ఎంఈఓ బి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. పీడీలు సాగర్ రాంబాబులు పాల్గొనగా మండలంలోని జిల్లా పరిషత్ మరియు ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. ఉపాధ్యాయులు భాగ్యమ్మ, మధుమయి,నరసింహారావు,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు పోటీలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే బద్రీనాథ్ పర్యవేక్షించారు.

## ట్రాఫిక్ సూపరింటెండెంట్‌కు అభినందనలు



బాపట్ల, మేజర్‌న్యూస్: ఏపీఎస్ ఆర్టీసీ బాపట్ల డిపోలో ట్రాఫిక్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న పోకల నాగేశ్వరరావుకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నెల్లూరు జోన్ 3 ఆధ్వర్యంలో ఆగస్టు 15న అత్యుత్తమ పురస్కారానికి ఎంపిక అయ్యారు. ఇందులో భాగంగా గురువారం బాపట్ల జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారిణి డి.సామ్రాజ్యం చేతుల మీదగా ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావుకు పలువురు డిపో అధికారులు సిబ్బంది కలిసి అభినందనలు తెలియజేశారు.

## పిఆర్‌సి చైర్మన్ నియమించి సమస్యలు పరిష్కరించాలి



దర్శి, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యల పరిష్కారం కొరకు సమస్యల పరిష్కారం కోసం నిరసన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు. రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యల పరిష్కారం కొరకు డిఎ ,12వ పిఆర్‌సి, ఐఆర్, 11 పిఆర్‌సి అరియర్స్ మంజూరు కొరకు ఏపీటి. ఎఫ్ దర్శి మండల శాఖ తరపున మండలంలోని వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులు నిరసన చేశారు. ఈ సందర్భంగా మండలంలోని జడ్.పి.హెచ్. ఎస్ కొత్తపల్లి పాఠశాలలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వాకా జనార్ధన్ రెడ్డి, తానం చింతలలో జరిగిన నిరసన కార్యక్రమంలో దర్శి మండల శాఖ అధ్యక్షులు తుము శ్రీనివాసరావు, జడ్.పి.హెచ్.ఎస్ చందలూరు లో జరిగిన నిరసనకార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి నక్క కోటేశ్వ రరావులు పాల్గొన్నారు. మండలంలోని పోతవరం హైస్కూల్లో లంకోజనపల్లి ,చలివేం ద్రం, తూర్పు వెంకటా పురం, ఎర్ర ఓబనపల్లి, కట్టసింగన పాలెం, రామచంద్రపురం ,రాజం పల్లి, దర్శి వెస్ట్, దర్శి నార్త్,శామంతి పూడి, చందలూరు, చందలూరు ఎ.ఎ, చెరువు కొమ్ముపాలెం ఎస్సీ, బొట్లపాలెం బీసీ, లూధ గిరి కాలనీ, అన్నవరం, బసిరెడ్డిపల్లి, దేవారం, చందలూరు, పోతకమూరు జనరల్ తదితర పాఠశాలలో ఉపాధ్యాయుల పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.



## హెచ్ఐవి ఎయిడ్స్, డ్రగ్స్‌పై అవగాహన

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని వీరేపల్లి మోడల్ స్కూల్ నందు రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నివారణ వారి ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ వారి ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్, డ్రగ్స్‌పై గురువారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాసరా వు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి హెచ్ఐవి ఎయిడ్స్, డ్రగ్స్ పై అవగాహన కలిగి ఉండాలని, ఇలాంటి వ్యాధులకు గురి కాకుండా ఉండాలని తెలిపారు. లింక్ వర్కర్ వీర మల్లు రవీంద్ర మాట్లాడుతు ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని అంటించుకునే వ్యాధని ఒకరి నుండి మరొకరికి నాలుగు మార్గాల ద్వారా వ్యాపిస్తుందని,వారికి అన్ని విధాలుగా సహాయం సహకారాలు అందించాలని, ఈ వ్యాధితో జీవిస్తున్న వారికి ప్రభుత్వం పింఛన్‌తోపాటు ఉచితంగా మందులు పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ తల్లి మీద బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలను చేయడము చాల బాధాకరం, ఈ దేశంలో స్త్రీలను గౌరవించడ సంప్రదా యము అటు వంటి మహిళామ తల్లులను అగౌ రవ పరచిన వ్యక్తిత్వము మరచి అనుచిత వ్యాఖ్య లు చేసిన రాహుల్ గాంధీ మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలి కోరుతూ భారతీయ జనతా పార్టీ కేంద్ర నాయకత్వం, రాష్ట్ర నాయకత్వం, జిల్లా నాయకత్వ ఆదేశాల మేరకు గురువారం గిద్దలూరు పట్టణ పోలీస్ స్టేషన్‌లో సిఐ సురేష్‌కు కంప్లయింట్ ఇవ్వడం జరిగింది. ఇటువంటి ఘటనలు మరలా పునరావృతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్య క్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జెవి నారాయణ, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, మాజీ ఎస్‌సి మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య, మాజీ అసెంబ్లీ కో కన్వీనర్ గుమ్మా రాముడు, మాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, సంతోష్ కుమార్, పట్టణ బీజేపీ నాయకులు మునగనూరి రామకృష్ణ పాల్గొన్నారు.




## వినియోగదారులకు మెరుగైన విద్యుత్తు సరఫరా అందించాలి

దర్శి, మేజర్‌న్యూస్: విద్యుత్ వినియోగదారులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించాలని జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు ఆదేశించారు. దర్శి పద్మావతి కళ్యాణమండపంలో గురువారం దర్శి సబ్ డివిజన్లోని విద్యుత్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సీ మాట్లాడుతూ విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది వినియోగదారులకు అందుబాటులో ఉండే వచ్చిన ఫిర్యాదును స్వీకరించి సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. సబ్ డివిజన్లో ప్రైవేటు విద్యుత్ బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం కింద రూఫ్ టాప్ ప్రజలను ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలన్నారు. వ్యవసాయానికి వినియోగదారులకు 9 గంటల విద్యుత్తును అందించాలని అధికంగా ఉన్న విద్యుత్ బకాయిలను వసూలు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశం లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి శ్రీనివాసులు దరిశి డిఈ పి.వి.వి ఎస్.రవికుమార్, దర్శి ముళ్ళమూరు తాళ్లూరు కురిచేడు మండలాల ఏఈలు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత





ముండ్లమూరు, మేజర్ న్యూస్: ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి పారి శుద్ధ్య పనులు నిర్వహించాలని అధికారు లను దర్శి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కోరారు . మండలం, పూరీమెట్ల గ్రామంలో గురువారం డ్రైనేజీ వ్యవస్థ పరిశుభ్రం గా లేకపోవటం తో పంచాయతీ అధికారులాలను పిలిపించి వెంటనే శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లాలని కోరారు. తదుపరి ఆ గ్రామం లో సీజనల్ వ్యాధులు జ్వరాలు, డెంగ్యూ, థైరాయిడ్ వ్యాధులు ఎక్కువగా ఉండటం తో ప్రభుత్వం తరుపును మెడికల్ క్యాంప్ నిర్వహించగా దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆ గ్రామానికి వెళ్లి మెడికల్ క్యాంప్‌ని అక్కడ చికిత్స తీసుకుంటున్న వారిని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ క్యాంప్ సిబ్బంది, గ్రామ పంచాయతీ అధికారులు, మండల టిడిపి అధ్యక్షులు,గ్రామ నాయకులు, మండలం లోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 28న ఒంగోలులో గిరిజన ప్రజా చైతన్యయాత్ర



### గిరిజన ప్రజా చైతన్య యాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గిరిజన ప్రజా చైతన్య యాత్ర ఈనెల సెప్టెంబర్ 28వ తేదీన ఆదివారం ఒంగోలు జిల్లాలో అన్ని గిరిజన సంఘాల నాయకులతో కలిసి జిపిఎస్ జిపిఎస్ సంగం ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు వడిత్యా శంకర్ నాయక్ తెలిపారు. గురువారం ఒంగోలు జిల్లాలోని స్థానిక ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో గిరిజన సంఘాల నేతలతో చైతన్య యాత్ర వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రతి ఒక్క గిరిజన సంఘ నాయకులు మేధావులు, గిరిజన ఉద్యోగులు కర్షకులు ఉద్యమకారులు పాల్గొని చైతన్య యాత్ర కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గిరిజనులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య ప్రకాశం జిల్లా అధ్యక్షులు రామావత్ సైదా నాయక్, గిరిజన ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పేరం సత్యం, రామావత్ హనుమ నాయక్, గిరిజన ప్రజా సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు ఆంగోత్ కోటి నాయక్, కన్వీనర్ జై హరి నాయక్, ఆర్. బలిసి నాయక్, రాజు నాయక్, ఏ. శ్రీను నాయక్, బి. హనుమ నాయక్, ఆర్. దసురు నాయక్, ఆర్. ముని నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యలను పరిష్కరించాలి

### యుటిఎఫ్ రణభేరి పోస్టర్ ఆవిష్కరణ



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు అవుతున్నా ఉపాధ్యాయ ,ఉద్యోగులకు సంబంధించి ఆర్థిక పరమైన విషయాలపై ప్రభుత్వం ఉపాధ్యాయుల ,ఉద్యోగులకు అండగా లేక పోవడం ఉపాధ్యాయ వర్గాల్లో ఆందోళనలకు ప్రభుత్వం అవకాశం కల్పించింది నాలుగ డిఎల బకాయిలున్నా కనీసం ఒక్క డిఎ కూడా ప్రకటించక పోవడం, పిఆర్‌సి గడువు పూర్తి అయినా పిఆర్‌సి చైర్మన్‌ను నియమించక పోవడం, కనీసం ఐర్ ప్రకటించకపోవడం గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో వున్న ఎల్‌ఈఎల్‌ఎస్ ఇవ్వకపోవడం పి.ఆర్.సి అరియర్లు, డి.ఎ అరియర్లు ఇవ్వక పోవడం ఉపాధ్యాయ వర్గాలను తీవ్రంగా కలచి వేస్తుంది పాఠశాలల్లో బోధనేతర పనులను కల్పిస్తూ అధిక భారాలను మోపుతూ ఉపాధ్యాయులను ఒత్తిడికి గురిచేయడం టార్గెట్లు పెట్టి వెంటనే సమాచారం ఇవ్వమనడం ఉపాధ్యాయ వర్గాలకు ప్రభుత్వం ఇబ్బంది కలుగ చేస్తుంది పై అంశాలపై ప్రభుత్వం దృష్టికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి చేరవేసి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో యుటిఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా రణభేరి జాతాను ఈనెల 15 నుంచి 19 వరకు నిర్వహిస్తుంది. ఈ జాతా ఉపాధ్యాయులను చైతన్య పరుస్తూ కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వం ఆలోచన మారినట్లయితే సెప్టెంబర్ 25న విజయవాడలో బహిరంగ సభను నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారని తెలియచేశారు. దర్శి డివిజన్ పరిధిలో వున్న ఉపాధ్యాయులను చైతన్యం చేయుటకు రణభేరి పోస్టర్‌ను ఆవిష్కరించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు మీనిగ శ్రీను, టీ.రాజశేఖర్, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ విజయ్ కుమార్, అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పి.ఖాసిం, సహాధ్యక్షులు ఎ.రామారావు, ఎల్.ఆర్ స్రవంతి, మహిళా కార్యదర్శులు ఎం.వి.నరసమ్మ, పద్మశ్రీ, కోశాధికారి కె.రామారావు, సీనియర్ నాయకులు వి.రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు గౌరవ అధ్యక్షులు ఎం.యలమందారెడ్డి, బి.రామాంజనేయులు, డి.కృష్ణారెడ్డి తదితరులు ఎస్.ఏడుకొండలు పాల్గొన్నారు.

# ఫోక్సో కేసు విచారణ నుంచి ఎస్‌కొండ ఎస్ఐను తప్పించాలి: నీలం



ఒంగోలు, మేజర్‌న్యూస్: క్రైమ్ నెంబర్ 174/25 పోక్సో కేసులో విద్యార్థినులను లైంగికంగా వేధించిన కీచక గురువు పిల్లి హజరత్తయ్య కొమ్ము కాస్తున్న ఎస్సైను విచారణ నుంచి తప్పించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. గురువారం ఒంగోలులోని తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సై మహేంద్ర కీచక గురువు హజరత్తయ్య తాలూకా లాయర్ లాగా పనిచేస్తున్నాడన్నారు. తమతో బలవంతంగా హజరత్తయ్యకు వ్యతిరేకంగా స్టేట్మెంట్ రాయించారని బాధితులు చెప్తున్నారని, మీ మీదే కేసు పెట్టాలని డిప్యూటీ ఈఓ చంద్రమౌళీశ్వర్‌ను ఎస్సై బెదిరించడాన్ని నాగేంద్ర తప్పు పట్టారు. జూలై 11న హజరత్తయ్యను కొట్టిన బాధితులు పోలీస్ స్టేషన్లో పోక్సో కేసు పెట్టకుండా రాజీ చేసిన టీచర్లు కూడా ఈ కేసులో నిందితులే అన్నారు. ఫోక్సో యాక్ట్ ప్రకారం విద్యార్థిని లైంగిక వేధింపులకు గురైన విషయాన్ని దాచి పెట్టడం, రాజీ పడటం నేరమన్నారు. ఈ కేసులో ఇప్పటికి హజరత్తయ్య ఒక్కడే నిందితుడని, హజరత్తయ్యకు అనుకూలంగా లైంగిక వేధింపుల ఘటనను మాఫీ చేసేందుకు ప్రయత్నించిన ప్రతి ఒక్కరినీ కేసులో నిందితులుగా చేరుస్తామని నాగేంద్ర హెచ్చరించారు. జూలై 6 నుండి ఈరోజు వరకు ఫోక్సో కేసులో రోజువారి ప్రగతిని పరిశీలిస్తే, ఎస్సై, మరికొందరు ప్రభుత్వ ప్రైవేటు వ్యక్తులు హజరత్తయ్యకు సహకరించినట్లు స్పష్టంగా కనిపిస్తున్నదన్నారు. హైకోర్టులో తన సంస్థ ద్వారా బాధిత విద్యార్థినులకు అండగా న్యాయపోరాటం చేస్తామన్నారు. ఈ సమావేశంలో మాల మహానాడు అధ్యక్షుడు దారా అంజయ్య, కాకుమాను రవి, పత్రా బంగారం తదితరులు పాల్గొన్నారు.

# దయ్యాల పెద్దక్కని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అన్నా



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్:ఒంగోలు టౌన్ చైతన్య కార్డియాక్ సెంటర్ నందు రామ చంద్రపురం గ్రామసర్పంచ్ దయ్యాల నాద గురుబ్రహ్మం మాతృమూర్తి పెద్దక్క హాస్పిటల్ చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు పెద్దక్క ని పరామర్శించి డాక్టర్లను మెరుగైన వైద్యం అందించాలని కోరడం జరిగింది.

## వైసిపి రాష్ట్ర బూత్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా వైవి గౌతమ్ అశోక్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బూత్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా వైవి గౌతమ్‌అశోక్ నియమితులైయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బూత్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్ రెడ్డి వైవి గౌతమ్ అశోక్‌ను రాష్ట్ర బూత్ కమిటీ ప్రధాన కార్యదర్శి నియమించారు. పదవి రావడంపై గౌతమ్ అశోక్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గౌతమ్ అశోక్ మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి, ఈ పదవి రావడానికి సహకరించిన వంటి రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డికి, మాజీ మంత్రి కనుమూరి నాగేశ్వరరావుకి, జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మకి, పార్లమెంట్ సమన్వయకర్త చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి, జిల్లా పర్యవేక్షకులు బత్తుల బ్రహ్మానంద రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా నన్ను పార్టీలో చేర్పించుకుని, ఈ అవకాశం కల్పించిన బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి నా పేరును రాష్ట్ర పార్టీకి సిఫారసు చేసినటువంటి ఒంగోలు నియోజకవర్గం సమన్వకర్త చుండూరు రవికుమార్‌కి మాజీ మున్సిపల్ చైర్మన్ బాపట్ల హనుమంతురావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## హామీలతో మోసం చంద్రబాబు నైజం

### వైఎస్సార్‌సిపి ఇంచార్జి దద్దాల



పామూరు, మేజర్‌న్యూస్: హామీలతో మోసం చంద్రబాబు నైజం అని కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. వైఎస్ఆర్‌సిపి మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి అధ్యక్షతన మార్కొండాపురంలో గురువారం బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ చంద్రబాబు మోసపూరిత పాలనకు ముగింపు పలకాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి రైతాంగ సంక్షేమం కోసం జగన్ ను మళ్లీ సీఎం చేయాలి అని పిలుపునిచ్చారు. బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ క్యూఆర్ కోడ్‌ను నాయకులతో కలిసి ప్రజల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా పామూరు మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి, చప్పిడి సుబ్బయ్య, కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి, షేక్ చాంద్ బాషా, షేక్ నాయబ్ రసూల్, జొన్నలగడ్డ గోవిందయ్య, ఆవుల భాస్కర్ రెడ్డి, కటికల వెంకటరత్నం, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి, ఎలిక అచ్చయ్య, వెలుతుర్ల తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై లైంగిక దాడి, ఫోక్సో కేసు నమోదు

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని వజ్జి రెడ్డిపాలెం గ్రామంలోలో 8 సంవత్సరాల బాలికలపై ఒకే వ్యక్తి లైంగిక దాడి చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కొత్తపట్నం పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వజ్జిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన దొడ్డ వీరారెడ్డి తండ్రి రామచంద్రారెడ్డి అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న ఇద్దరు బాలికలపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. వారిని బెదిరించి వంచించి ఇంట్లో చెబితే చంపుతానని బెదిరించడంతో విషయాన్ని తల్లిదండ్రులకి చెప్పుకోలేక పోయారు. ఏడవ తేదీ ఆదివారం మధ్యాహ్నం వరుసకు పెదనాన్న అయిన వీరారెడ్డి ఇంటికి ఎదురుగా ఆడుకుంటున్న ఇద్దరు బాలికలను ఇంటికి పిలిపించుకొని ఒకరి తరువాత ఒకరిని వేరువేరుగా బలాత్కారం చేసినట్లు సమాచారం. తీవ్ర రక్తస్రావం కావడంతో పాఠశాలలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు చెప్పడంతో అసలు విషయం బయటకు పొక్కింది. దీంతో తల్లిదండ్రులు కొత్తపట్నం పోలీస్ స్టేషన్ ఆశ్రయించి తమ బిడ్డలకు జరిగిన అన్యాయాన్ని వివరించి ఫిర్యాదు చేయడంతో కొత్తపట్నం ఎస్ఐ వేముల సుధాకర్ ఫోక్సో కేసు కింద నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఇద్దరు మైనర్ బాలికలను వైద్య పరీక్షలు నిమిత్తం ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు పంపుతున్నట్లు తెలిపారు. నమోదు చేసినట్లు ఎస్సై వేముల సుధాకర్ తెలియజేశారు. నిందితుడు వీరారెడ్డి గతంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్గా కూడా పనిచేసినట్లు తెలిసింది.